# TAM పత్రిక

## ప్రత్యేక తొలి వార్షిక సంచిక - 2016




## దసరా మరియు దీపావళి శుభాకాంక్షలతో

### కార్యక్రమాలు

- మహిళా దినోత్సవం
- ఉగాది ఉత్సవాలు
- సంక్రాంతి సంబరాలు

### కథలు

- నాన్నకు.. ప్రేమతో..
- ఎన్నాళ్ళో.. వేచిన ఉదయం
- అమెరికా ప్రవేశం



## మేరీలాండ్ తెలుగు సంఘం పత్రిక

www.tamaryland.org

# ADVISORY BOARD


Dr. Yadla Hema Prasad


Dr. Narisetti Innaiah


Mr. J Subbarayudu


Smt. Rajashree Pakala


Mr. Meer Abdullah

# BOARD OF DIRECTORS


Venkat Yarram - Chairman


Suresh Geda


Archana Kathi


Sri Chaparala - Secretary


Ramki Komakula


Venkat Naraharisetty


Suma Donga


Jgadish Ganapathinedi

# EXECUTIVE COMMITTEE


Subbu Sista - President


Srinivas Kukatla
Founder/Previous President


Anitha Muthoju
Vice President


Srini Samineni
Convener


Murali Batchu
General Secretary


Venkat Kukatla
Jt. Secretary


Srini Dama
Treasurer


Kiran Velivelli
Jt. Treasurer

# TAM పత్రిక

## ప్రత్యేక సంచిక - 2016


ప్రధాన సంపాదకులు

Editor in Chief

**రాజశేఖర్ చెరుకూరి**

సహాయ సంపాదకులు

Associate Editor

**స్వాతి రంగ**

నిర్వాహక సంపాదకులు

**శ్రీనివాసరావు దామా**

The opinions expressed in TAM Patrika belong to the individual authors & do not necessarily reflect those of TAM or The Editorial Board.



TAM Patrika
Telugu Association of Maryland
Phone: 410-562-1874
tampatrika@tamaryland.org


## ... విషయ సూచిక ...


| | |
|---|---|
| సరిలేరు మీకెవ్వరు !! | 6 |
| సంక్రాంతి సంబరాలు | 9 |
| మానవత | 12 |
| కోలాహలంగా హోలీ | 14 |
| నాన్నకు.. ప్రేమతో.. (కథ) | 17 |
| అన్నదాత సుఖీభవ | 23 |
| ఉగాది ఉత్సవాలు | 25 |
| నాన్న | 31 |
| బాల్య స్మృతులు | 32 |
| హంస లేఖ (కథ) | 33 |
| బాడ్మింటన్ పోటీలు | 38 |
| ఏడాది పాపాయి .. TAM | 42 |
| చుప్పనాతి మొగుడు (కవిత) | 45 |
| అమెరికా ప్రవేశం (కథ) | 46 |
| ఎన్నాళ్ళో వేచిన ఉదయం (కథ) | 50 |
| TAM వేసవి ఆటవిడుపు | 53 |
| మా ఇంటి గణేషుడు మా చేతి గణేషుడు | 58 |
| TAM వంటిల్లు (ఓట్స్ ఉప్మా) | 62 |
| స్నేహం (కవిత) | 66 |
| చచ్చేంత గొప్పదా ఈ చావు (కవిత) | 67 |

**Subbu Sista**
President
**Srinivas Kukatla**
Founder/Previous President
**Anitha Muthoju**
Vice President
**Srinivas Samineni**
Convener
**Murali Batchu**
General Secretary
**Venkat Kukatla**
Jt. Secretary
**Srinivas Dama**
Treasurer
**Kiran Velivelli**
Jt. Treasurer
**Rajasekhar Cherukuri**
Chair - TAM Patrika
**G. Rakesh Madhav**
Chair - Cultural
**Rajasekhar Yaramala**
Chair - By-Laws
**Bhagath Yarlagadda**
Chair - Food Committee
**Kondal Nookala**
Chair - Community Services
**Srujana Nadella**
Chair - Decoration/Stage
**Kalyani SunkiReddy**
Chair - Event Management
**Kotla Tippareddy**
Chair - Sports
**Vamshi Reddy Ingu**
Chair - Public Relations
**Vijay Aluru**
Chair - Awards Committee
**Prasad Cherekar**
Chair - Social Media
**Kiran Talluri**
Chair - Election Committee
**Sujatha**
Chair - Holiday Camp
**Janaki**
Chair - Immigration
**Sombabu Mullapudi**
Chair - Membership
**Udaya Mugada**
Chair - Publicity/Marketing

# Telugu Association of Maryland

## మేరీలాండ్ తెలుగు సంఘం

## అధ్యక్ష/ని సందేశం



"ఏ దేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని ... నిలుపరా నీ జాతి నిండు గౌరవమును.." అన్న గురజాడ వారి అక్షర లక్షలను స్ఫూర్తిగా తీసుకుని వివిధ రంగాల్లో మేరీలాండ్ లో స్థిరపడిన తెలుగు వారందరికీ అండదండగా నిలిచి రాబోయే రోజుల్లో TAM నిర్వహించబోయే సాంస్కృతిక, క్రీడ మరియు వినోదపరమైన కార్యక్రమాలకు తెలుగు వారందరూ ప్రాంతీయ విభేదాలకు అతీతంగా, తెలుగు జాతి ఐక్యతే ప్రధాన ధ్యేయంగా తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

TAM సంస్థకు సారథ్యం వహించే అవకాశం నా అదృష్టంగా భావిస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన మా TAM మిత్రులందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉప్పెనలాంటి ఉత్సాహంతో ఉద్యమమై నడిచే మా TAM సభ్యుల సహాయ సహకారాలతో, ధృఢమైన ఆత్మ విశ్వాసంతో, అత్యంత విధేయతతో, నా తోటి కార్య నిర్వాహక సభ్యులతో ఈ సంస్థని ముందుకు తీసుకెళ్ళటానికి మనసా వాచా కట్టుబడి పనిచేస్తానని వాగ్దానం చేస్తున్నాను. చేయి చేయి కలిపి, తెలుగు ప్రజలకు సహాయ సహకారాలు అందించడమే లక్ష్యం గా కల TAM ప్రణాళిక దిశగా ఒక్కొక అడుగు ముందుకు వేస్తాము. ఈ కార్య సాధనలో నేను, నా తోటి సభ్యులు అత్యంత పారదర్శకంగా పనిచేస్తామని, సంఘులోని వారందరికీ జవాబుదారీగా వ్యవహరిస్తామని మనస్ఫూర్థిగా తెలియజేస్తున్నాను. తెలుగుదనాన్ని పెంపొందించే కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడానికి, TAM సంస్థని మరింత ముందుకు తీసుకెళ్ళే సదుద్దేశంతో స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఈ సందర్భంగా మేరీలాండ్ తెలుగు మిత్రులకు ఆహ్వానం పలుకుతున్నాను.

తెలుగు సాంస్కృతిక సంస్థ కున్న అనుబంధాన్ని మరియు నా శక్తి సామర్ధ్యాలను దృష్టిలో పెట్టుకుని నాకు అందించిన ఈ బాధ్యతను అందరూ మెచ్చేలా సమర్ధవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తూ, మీ సూచనలతో తెలుగు వారి ఆశయాలకు మెరుగులు దిద్ది, తెలుగు వారందరినీ ఒక వసుధైక కుటుంబంగా నిలపడానికి, TAM సంస్థను మరింత పటిష్ట పరచడానికి మీ సహాయ సహకారాలు ఆశిస్తున్నాను..

కదలి రండి, కలిసి రండి TAM ఆశయ సాధనలో భాగం కండి !! జై భారత్ !!

మీ భవదీయుడు..సుబ్బు శిష్ఠ

**President - మేరీలాండ్ తెలుగు సంఘం**

# సంపాదకీయం

## రేపటి పౌరులు



నేటి తల్లిదండ్రుల కలలన్నీ వారి పిల్లల చదువు సంధ్యల మీదే కేంద్రీకృతమయి ఉన్నాయి. పిల్లల్ని కన్న దగ్గరి నుంచే వారు పెద్దయ్యాక ఏమవ్వాలి అనే దాని మీద మానసికంగా ఒక అభిప్రాయం ఏర్పరచుకుంటున్నారు. ఒక చట్రంలో తమ అంతరంగాలను బంధిలను చేసి ఏ విషయాన్ని అయినా చదువుకే ముడిపెడుతూ "అవసరమా, కాదా" అనే దృష్టితో చూడటానికి అలవాటు పడిపోయారు. పిల్లలకు అన్నింటికంటే తల్లిదండ్రులు ఇవ్వగల గొప్ప ఆస్తులు ఏమిటో తెలుసా? డబ్బు, చదువు..కాదు. ఆత్మ విశ్వాసంతో దూసుకెళ్ళే నేర్పు, నలుగురితో కలివిడిగా మెలుగుతూ నాయకుడిగా ఎదిగే లక్షణం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యం మీద దృష్టి పెట్టగల విధానం, జయాపజయాలను సమానంగా స్వీకరించగల క్రీడా స్ఫూర్తి మొదలైనవి. ఎందుకంటే ఇవి ఏ పుస్తకాల్లోనో చదివితే అలవడవు. స్కూళ్ళలో మొక్కుబడిగా చెప్పినా బుర్రకెక్కవు.

ఏదయినా కష్టమయిన కొత్త విషయం నేర్చుకునేటప్పుడు వారికి తోడుగా ఉండి "నువ్వు సాధించగలవు" అనే విశ్వాసం వారిలో కలుగజేయాలి. తోటి పిల్లలతో పోల్చిచూసి తక్కువ చేసి ఎప్పుడూ మాట్లాడకూడదు. ఏదన్నా పని చెయ్యలేకపోయినప్పుడు అది నేర్చుకునే వరకూ చేయూతనిచ్చి, "కష్టపడితే ఏదయినా సాధించగలం" అనే నిజం అవగాహన కలిగించాలి. ఆటలో అయినా మరే ఇతర విషయాల్లో అయినా ఒక్కసారి ఓడిపోతే నిరుత్సాహపడకుండా "కృషితో నాస్తి దుర్భిక్షం" అనే విషయాన్ని తెలియజెప్పాలి. ఇలాంటి జీవిత సత్యాలు మన పిల్లలకి ఎవరూ పని కట్టుకుని చెప్పరు. అసలు ఎవరు చెప్పినా మెదడుకి పట్టవు. అవి మన చర్యల ద్వారా వారికి సున్నితంగా అర్థం అయ్యేట్లు చేసి వారి గుండె లోతుల్లో నాటుకునేలా చేయాలి. అవే భవిష్యత్తులో వారి వ్యక్తిత్వాన్ని నిర్ణయిస్తాయి.

ఈ రోజు మనిషి సంఘజీవి అనేది నిర్వివాదాంశం. ఒకప్పటిలాగా బావిలో కప్ప లాగా బ్రతుకీడ్వడం కుదరదు. కలిసి పని చేసే "టీం వర్క్" కల్చర్ లో ఇమడలేక పోతే మనుగడకే ప్రమాదం ఏర్పడుతుంది. ఎదుటి వారిని గౌరవిస్తూ, వారి అభిప్రాయాలను పరిగణిస్తూ, ఎవరినీ నొప్పించకుండా తమ అభిప్రాయాలను సూటిగా చెప్పగల నేర్పు కలుగజేయాలి. పిల్లలకు తప్పనిసరిగా ఆటలకు కొంత సమయం ఉండేట్లు చూసుకోవాలి. తద్వారా గెలుపు ఓటములు జీవితంలో భాగం అనే విషయం వారికి చక్కగా చేరి జీవితంలో ఒడుదుడుకులు ఎదురైనా ముందడుగు వేయగలుగుతారు.

పిల్లలు చిరుతిళ్ళు ఎక్కువగా ఇష్టపడతారు. అవి ఒక్కసారిగా నిషేధించకుండా అందులోని మంచి చెడులు, మన శరీరం మీద వాటి దుష్ప్రభావం విడమరిచి చెప్పి వారికి మంచి ఆహారం మీద ఇష్టం ఏర్పడే విధంగా అలవాటు చేయాలి. "ఆరోగ్యమే మహాభాగ్యం" అన్నది అక్షర సత్యం. ఇవన్నీ మన పిల్లలకు అలవడాలంటే మనం కూడా ఇవే విధానాలు పాటిస్తూ వారికి మార్గదర్శకంగా నిలవాలి. ఫాస్ట్ ఫుడ్ కల్చర్ కు దూరంగా ఉంచాలి.

మీ..రాజశేఖర్ చెరుకూరి

ఎడిటర్, TAM పత్రిక

# సరిలేరు మీకెవ్వరు....

## (TAM ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు)

**ఆడదే ఆధారం మన కథ ఆడనే ఆరంభం** అని ఒక కవి అన్నారు. మగవారు చేసే అన్ని పనులు ఆడవారు చేయగలరు కానీ.. కొన్ని శక్తులు ఆడ వారికి మాత్రమే దేవుడిచ్చిన వరాలు.. వాటి మీద సర్వ హక్కులూ వారివే.. అందులో జన్మ నివ్వగల సృష్టి కార్యం నుంచి.. మాతృత్వపు మమతానురాగాలతో మైమరపించగల మహత్యం దాకా...ఎన్నో ఉన్నాయి. కార్యేషు దాసిగా, కరణేషు మంత్రిగా మరెన్నో రూపాలకు ప్రతిరూపం అయిన ఆడవారు లేనిదే ఒక్క రోజు కూడా ఏ కుటుంబం సంతోషంగా ముందుకు సాగలేదు. గంపెడంత సంతానాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చే ప్రక్రియలో ఇంటికే అంకితమయిన "ఆనాటి" మహిళ నుంచి...ఉద్యోగంతో పాటు ఇంటినీ చక్కదిద్దుకోగల సమర్థత సాధించిన "నేటి" మహిళ వరకు....నేర్పు..ఓర్పులో తమకు ఎవరూ సాటి లేరని నిత్యం నిరూపిస్తూనే ఉంటారు...అటువంటి ఆడవారిని రోజూ స్మరించుకున్నా రుణం తీరనిది. అయినా ఈ తీరిక లేని జీవనంలో వారికి ఒక రోజుని ప్రత్యేకంగా కేటాయించి 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' పేరిట ప్రతి ఏటా మార్చి 8, 2016న జరుపుకోవడం అభినందనీయం..



అది జన్మనిచ్చిన తల్లిని తలచుకునే తరుణం..

మమకారాన్ని పంచిన సోదరీమణులను స్మరించుకునే సుదినం..

జీవితాంతం తోడుండటానికి నడచి వచ్చిన అర్ధాంగిని ఆదరించే ఆత్మీయ దినం..

అదే ప్రపంచ మహిళా దినోత్సవం..

అన్ని రంగాల్లో రాణిస్తూ మరెంతో మంది మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్న TAM మహిళా సభ్యుల ఆధ్వర్యంలో 50 మందికి పైగా మహిళలు పాల్గొనగా 'ప్రపంచ మహిళా దినోత్సవ ' వేడుకలు మార్చి 12, 2016 న ఘనంగా జరుపుకున్నారు. ఆనందోత్సాహాలతో సాగిన ఈ వేడుకలకు ఎల్లికాట్ సిటీ, మేరీలాండ్ లోని '**యువ డాన్స్ అకాడమీ**' వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేరీలాండ్ యూనివర్సిటికి చెందిన ప్రముఖ వైద్యురాలు శ్రీమతి గట్టు కాంచన గారు విచ్చేసారు. స్త్రీలు సాధించలేనిది ఏదీ లేదంటూ అన్ని రంగాల్లో ఆడవారు ముందంజ వేయాలని మహిళా సభ్యులందరూ ఆకాంక్షించారు.

ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించిన TAM సంస్థకు, హాజరయిన మహిళలందరూ ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఉత్సాహకరమయిన ఆట పాటలతో మహిళలందరూ ఆనందంగా గడిపారు. ఆటలలో విజయం సాధించిన మహిళా మణులు కిరణ్, రుచి, స్మిత, సరస్వతి, రాధ గార్లకు శ్రీమతి కాంచన గారు మరియు "పారడైజ్ ఇండియన్ కుజీన్" వ్యవస్థాపకురాలు శ్రీమతి కల్యాణి గారు బహుమతులు అందజేసారు.

ఈ కార్యక్రమాన్ని ఇంత తక్కువ సమయంలో సుసాధ్యం చేసిన TAM సాంస్కృతిక విభాగం, ఈవెంట్ మేనేజ్మెంట్ విభాగం, అలంకరణ విభాగం లోని సభ్యులందరికీ TAM ప్రెసిడెంట్ కూకట్ల శ్రీనివాస్ గారు మరియు TAM బోర్డు డైరెక్టర్లు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలు ముందు ముందు మరిన్ని జరుపుకోవాలని మహిళా సభ్యులందరూ ఆకాంక్షించారు.

# Our Proud Sponsors

Paradise Indian Cuisine

*Where Flavors Come First !*

*Phone us @ (410) 594 9600*

## Paradise Indian Cuisine

1660 Whitehead CT,
Gwynn Oak, MD 21207
Phone: 410.594.9600 | 410.594.0650
EMail: paradisemaryland@gmail.com
www.paradisemaryland.com

8000 Locust Mill St.
Ellicott City, MD 21043
Phone: 410.203.1115
EMail: info@paradiseellicottcity.com
www.paradiseellicottcity.com

issi

CMMI LEVEL 3 · ISO 9001:2008 · ISO 27001 Certified

## International Software Systems Inc.

7337 Hanover Pkwy Suite #A, Greenbelt, MD 20770
**Phone:** 301.982.9700
**Fax:** 301.982.0500
**Toll free:** 1.877.982.ISSI
http://www.issi-software.com

# మేరీలాండ్‌లో సంక్రాంతి సంబరాలు

జనవరి 16, 2016న మేరీలాండ్ లో ప్రవాస భారతీయులు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ఠ అతిథిగా చంద్ర వలేరి విచ్చేసారు. చంద్ర వలేరి వాషింగ్టన్ డి.సి.లోని భారత రాయబార కార్యాలయంలో సెక్రెటరీగా సేవలందిస్తున్నారు. ఆమె తన ప్రసంగంలో TAM సాంస్కృతిక కార్యక్రమాలను శ్లాఘించారు. ఎవరికైనా ఎప్పుడైనా ఏదైనా వీసా సమస్య వచ్చినా లేదా రాయబార కార్యాలయపు సేవలు అవసరమయినా తనను సంప్రదించవచ్చునని తెలిపారు. తొలుత TAM అధ్యక్షులు కూకట్ల శ్రీనివాసరావు గారు సంక్రాంతి సంబరాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ విశిష్ట అతిథి చంద్ర వలేరి తల్లి గారిని వేదిక పైకి ఆహ్వానించారు.

సంక్రాంతి సంబరాలలో భాగంగా అనేక రకాల ఆటల పోటీలను నిర్వహించారు. "ఒక్క మహిళ" గేం షోలో భాగంగా రకరకాల ఆటలపోటీలు నిర్వహించారు.

మగవారికి "ఒక్క మగాడు" గేం షో నిర్వహించారు. స్ట్రాతో సీరియల్ భాగాలను గ్లాసులో వెయ్యడం, బాల్స్ ట్రేలో నుండి తీసి గ్లాసులో వేయుట వంటి ఆటలను నిర్వహించారు. "ఒక్క మగాడు" పోటీలో విజేతగా భగత్ యార్లగడ్డ నిలిచారు.

అన్నింటి కన్నా ముందుగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలందరూ ఎంతో ఉత్సాహంగా రంగవల్లులు తీర్చిదిద్దారు. చూసే వారికి అవి ఇంద్రధనస్సులా, హరివిల్లులా అనిపించేంతగా అబ్బురపరచాయి. ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అనిత ముత్తోజు, శివకుమారి ముక్కపాటి తదితరులు వ్యవహరించారు. ముగ్గుల పోటీలలో గెలిచిన ముగ్గులకి వాచీలు, గిఫ్ట్ కార్డులు బహుమతులుగా అందజేసారు.

కార్యక్రమం మరియు పోటీలు అద్యంతం ఉత్సాహభరితంగా, అత్యంత ఆహ్లాదంగా జరిగాయి. భోజనాలు "పారడైజ్ ఇండియన్ కుజీన్" వ్యవస్థాపకులు వన్నెంరెడ్డి శ్రీధర్ గారి సౌజన్యంతో అందజేయబడ్డాయి.

చివరిగా TAM సభ్యులు అందరూ కొద్దిసేపు కోలాటం ఆడారు. సాంస్కృతిక కార్యక్రమాలను రాకేష్ మాధవ్ గారు, శ్రీలక్ష్మి చాపరాల గారు, అర్చన కత్తి గారు, అనిత ముత్తోజు గారు, సురేష్ గెడ గారు నిర్వహించారు.

కార్యక్రమానికి హాజరైన చిన్నరులందరినీ ఒకచోట కూర్చోబెట్టి వారికి పెద్దలందరూ భోగి పళ్ళు పోశారు.

మహిళలకు ఆటల పోటీలు






పురుషులకు ఆటల పోటీలు



చిన్నారులకు భోగి పళ్ళు





“ TAM మహిళ “ సత్కారం పొందిన స్వాతి చావ



ముగ్గుల పోటీలో ఉత్తమ ముగ్గు బహుమతి పొందిన ముగ్గు

# మానవత

– రాంకీ కోమకుల



అది వర్షాకాలం. ఒక రోజు మా కుటుంబంతో మేరీల్యాండ్లో ఉంటున్న అన్నయ్య వాళ్ల ఇంటికి వెళ్లాము. బాగా వర్షం పడి అప్పుడే ఆగిపోవడంతో పరిసరాలు తేమతో స్వచ్ఛంగా కనిపిస్తున్నాయి. చెట్లన్నీ మనం స్నానం చేసిన తర్వాత పొందే హాయితో ఉన్నాయి. ఉడతలు బయటికి వచ్చి ఆడుకుంటూ చిందులు వేస్తున్నాయి. నేను కొన్ని ఫొటోలు తీసి ఇంట్లోకి వెళ్ళాను. సాయంత్రం వేళ మా అన్నయ్య వాళ్ళ పాప వచ్చి "అక్కడ ఒక ఉడుత గోడ మీద కూర్చుని అరుస్తుంది, దానికి ఏమో అయ్యింది" అంది. అందరం బయటికి వెళ్ళి ఆ ఉడుతని చూసాం. అది ఒక కిటికీ చివరన ఉంది. ఇంటి పైనుంచి కింద పడితే గానీ అక్కడికి చేరుకోలేదు. దాని దగ్గరగా వెళ్ళి చూసాం. అది గాయపడి ఎక్కడికీ పరిగెత్తలేక సహాయం కోసం మూలుగుతున్నట్లుంది. మళ్ళీ పడుతున్న వర్షం దాని బాధను రెట్టింపు చేస్తుంది. ఏమి చేద్దామా అని ఆలోచించి జంతు సంరక్షణ కేంద్రం వాళ్ళని పిలిస్తే వాళ్ళు ఉడుతని క్షేమంగా చూసుకుంటారని అనిపించిందే తడవుగా ఫోన్ చేసాము. మా చిరునామా, ఉడుత ఎక్కడ ఉందో చెప్పాము. వాళ్ళు ఒక 10-15 నిమిషాల్లో వస్తామని అన్నారు. వర్షం పడుతుండడంతో "మీరు బయటికి రావద్దు, మేమే వచ్చి తీసుకెళతాం" అని అన్నారు.

ఒక పదిహేను నిమిషాల తర్వాత జంతు సంరక్షణ కేంద్రం వారు వచ్చారా అని బయటికి వచ్చి చూసాము. ఆశ్చర్యకరంగా వాళ్ళు అప్పటికే వచ్చి ఆ చీకట్లో ఉడుతను వెతుకుతున్నారు. వాళ్ళకి ఉడుత ఎక్కడ ఉందో చెప్పాము. వాళ్ళు ఒక బోను లాంటిది తెచ్చి ఉడుత దగ్గరికి వెళ్తే అది గట్టిగా అరిచింది. పట్టుకోబోతే బలమంతా కూడదీసుకుని ఒక్కసారిగా అక్కడినుంచి దూకి ఎక్కడికో వెళ్ళిపోయింది. మేమూ, వాళ్ళూ ఆ

ఉడుతని వెదకడంలో సఫలం కాలేదు. అది ఎందుకు అలా అరిచింది అంటే, సహాయం కోసం అది వేరే ఉడతలని  పిలిచింది అని జంతు సంరక్షణ కేంద్రం వాళ్ళు చెప్పారు. ఉడుత దొరకకపోవడంతో అది క్షేమంగా ఉండొచ్చని ఇంట్లోకి వెళ్ళిపోయాము. జంతు సంరక్షణ కేంద్రం వారు అంత వర్షంలో ఒక ఉడుత కోసం సమయానికి రావడం చాలా గొప్పగా అనిపించింది. కొన్ని సార్లు ఇతర దేశాల్లో మనుషులకే సహాయం అందక మనం విలవిల్లాడడం చూస్తాము. అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు మనుషులకు గాని, జంతువులకు గానీ ప్రాణాలకు విలువ ఇవ్వాల్సిన సమయం ఇది. సాటి మనిషి అత్యవసర పరిస్థితిలో ఉన్నప్పుడు సహాయం చెయ్యడం, అంబులెన్సు వచ్చినపుడు పక్కకు తప్పుకొని దారి ఇవ్వడం మానవుని కనీస ధర్మం అనిపించింది.



# కోలాహలంగా హోలీ

హోలీ పండుగ. పెద్ద వాళ్ళు సయితం పిల్లలుగా మారిపోయి ఆనందించే పండుగ. రంగు రంగుల వేడుక. పిల్లలు..పెద్దలు...ఆడవారు...మగవారు...భారతీయులు...విదేశీయులు... ఎటు చూసినా హోలీ రంగులతో ఆడుకుంటూ ఒక్కటిగా కనిపించారు...భిన్నత్వంలో ఏకత్వం ఏమిటో నిరూపించారు. ఈ సుందర ఘట్టానికి మేరీలాండ్ లోని వెస్ట్ ఫ్రెండ్షిప్ నగరం వేదికగా నిలిచింది. ఆప్రిల్ 3, 2016న Indian Origin Network of Howard County సంస్థ ఆధ్వర్యంలో అత్యంత ఆనందోత్సాహాలతో ఈ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి.



ఉధృతమైన గాలులతో వాతావరణం అనుకూలంగా లేకపోయినా...ఎటువంటి నిరుత్సాహం లేకుండా పాల్గొన్న వందలాది మంది ముందు చల్లని గాలులు సయితం చిన్నబోయాయి. బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సభ్యునిగా ఎన్నికకు పోటీ చేస్తున్న తెలుగు సంతతికి చెందిన ప్రవీణ్ పొన్నూరి గారు మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి 2000 మందికి పైగా హాజరయ్యారు అని చెప్పారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న వివిధ తరగతుల వారు ఒక్క తాటిపైకి వచ్చి కలిసిమెలిసి

ఈ విధంగా పండుగ జరుపుకోవడం గొప్ప విషయం అని తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. భారతీయ సంస్కృతి మూలాల్లోకి వెళితే శ్రీకృష్ణుడు మరియు రాధ సయితం ఈ వేడుకల్లో పాలు పంచుకుని అందరి మధ్య సహృద్భావాన్ని పెంపొందించారని తెలుస్తుంది. ఇంకా ఈ వేడుకల్లో యోగా, నృత్యాలు, 5 మైళ్ళ నడక, జాతీయ గీతాలాపన వంటివి నిర్వహించి పాల్గొన్న వారిని మరింత ఉత్సాహ పరిచారు. కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ వేడుకలు ప్రతి ఏటా జరగాలని...అందరూ ఒక చోట కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.





# Our Proud Sponsors

UNIFY Solutions Inc.

- Application Development
- Integrated Services Offerings
- ERP & CRM Practice
- Infrastructure & DBA Services
- Unify AppWorld

**Unify Solutions, Inc.**
4 West Rolling Crossroads, Suite #9
Catonsville, MD 21228
Phone: 410-455-5152 | Fax: 410-455-5153
www.unifysolutions.com

4A Consulting
Business and IT Solutions

4A Consulting, LLC
3312 Hibiscus Ct., Ellicott City, MD 21043
Phone: (304) 610-2077 Fax: (410) 750-3828
Email: contact@4a-consulting.com
http://www.4a-consulting.com

- ✓ Program/Project Management
- ✓ SupportData Management (Governance & Architecture)
- ✓ Enterprise/Solutions Architecture
- ✓ Support Proposal Development Staff Augmentation
- ✓ Product Development

కథ

# నాన్నకు.. ప్రేమతో...

- రాజశేఖర్ చెరుకూరి

"న్యూయార్క్ ఎయిర్ పోర్ట్ నుండి రేపు ప్రొద్దున ఫ్లైట్ కి అయితే ఇందులో సగం ప్రైస్ కే వస్తుంది సార్"... ఫోన్ లో అవతలి నుండి మాట్లాడుతుంది ఆపరేటర్. చాలా కోపం వచ్చినా తమాయించుకున్నాను. అలా చెప్పడం ఆమె ఉద్యోగ ధర్మం అని కోపాన్ని మనసులోనే దాచుకుని సరిగ్గా ఇంకొక నాలుగు గంటల్లో ఇండియా వెళ్ళే ఫ్లైట్ కి టిక్కెట్ బుక్ చేసాను. ఆఫీసు నుండి ఫోన్ మాట్లాడి అటు నుంచి అటే కార్ లో ఇంటికి బయలుదేరాను. మధ్యలో ఆఫీసుకి ఫోన్ చేసి కొలీగ్ విసు తో "ఒక రెండు వారాలు ఎమెర్జెన్సీ పని మీద ఇండియా వెళ్తున్నాను.. మేనేజర్ కి విషయం చెప్పు.." అన్నాను. "దిగంబర్, ఒక చిన్న హెల్ప్ రా" అన్నాడు విసు. అవతలి సైడ్ నుంచి చెప్పే మాటలు వినే మూడ్ లో లేకపోయినా విసుగు ప్రదర్శించకుండా "ఏమిటి?" అన్నాను. నీ లగేజ్లో ఖాళీ ఉంటే కొంచెం మా తమ్ముడికి లాప్ టాప్ ఒకటి తీసుకెళ్ళగలవేమో అని.." అంటూ నసిగాడు విసు. మామూలు సమయంలో అయితే "తప్పకుండా" అని నవ్వుతూ సమాధానం చెప్పేవాడు తను. ఇప్పుడు అతను అడిగిన ప్రశ్నకి ఏమి చెప్పాలో తెలియలేదు. "అంత టైం లేదు రా.. ఇండియాలో కుదిరితే నేనే కొనేసి ఇస్తాను...నా ఈమెయిల్ కి ఆ అడ్రెస్ పంపు అని సమాధానం కోసం ఎదురు చూడకుండా కాల్ కట్ చేసాను. వెంటనే ఇంటికి ఫోన్ చేసాడు. "హలో-_ _ _." .. అవతలి నుంచి చిత్ర గొంతు. "చిత్రా.. నేను స్కూల్ కి వెళ్ళి పిల్లలను తీసుకొస్తాను. నువ్వు మనందరి పాస్ పోర్ట్స్, ఒక రెండు జతల బట్టలు చిన్న సూట్కేస్ లో సర్దేసి రెడీగా ఉండు..ఒక గంటలో మనం ఇండియా ఫ్లైట్ కాచ్ చెయ్యడానికి స్టార్ట్ అవ్వాలి" అన్నాను. చిత్ర కి ఏమీ అర్ధం కాక అయోమయంగా అడిగింది...ఏమయ్యిందండి అని...". నేను చెప్పిన సమాధానం విని ఇంకేమీ మాట్లాడకుండా "సరే" అని ఫోన్ పెట్టేసింది.

కారు వేగానికి పోటీ పడుతూ పరిగెడుతున్నాయి నా ఆలోచనలు... ఫ్లైటుకి ఇంకా రెండు గంటలే సమయం ఉంది. ఇండియా వెళ్ళే విమానం కాబట్టి మూడు గంటల ముందే ఎయిర్ పోర్ట్ లో ఉండాలి. కానీ అంత టైం తనకెక్కడిది? విషయం తెలిసిందే రెండు గంటల క్రితం. తెలిసిందే తడవుగా టిక్కెట్టు బుక్ చేసాడు. ఈ ఫ్లైట్ మిస్సయితే మళ్ళీ రేపు పొద్దున్న దాకా ఫ్లైట్స్ లేవు. లక్కీగా ట్రాఫిక్ లేకపోవడం, లగేజీ తక్కువగా ఉండటం వల్ల టైం సేవ్ అయ్యి మొత్తానికి ఫ్లైట్ కాచ్ చేసి అందరం సీట్లలో సెటిలయ్యాం. పిల్లలు భూమిక, సంఘమిత్ర ఇద్దరూ నాతో ఏదో మాట్లాడాలని చాలా ట్రై చేస్తున్నారు. ఇంత సడన్ గా ప్రయాణం ఏమిటో వారికి అర్ధం కావడం లేదు. కానీ ఇండియా అనేసరికి వాళ్ళల్లో ఉత్సాహం. వాళ్ళ తాతయ్యని చూడొచ్చని. చిత్ర పిల్లలను నా దగ్గర నుండి సాధ్యమైనంత దూరంగా ఉంచటానికి ప్రయత్నిస్తూ నన్ను ఇబ్బంది పెట్టకుండా ఉంచటానికి ట్రై చేస్తుంది. నా మనసులోని బాధ తనకంటే ఎవరు బాగా అర్ధం చేసుకోగలరు?

ఈ రోజు మధ్యాహ్నం మూడు గంటలకు ఇండియా నుండి మావయ్య కాల్ చేసాడు. అప్పటికి ఇండియాలో అర్ధరాత్రి కాబట్టి మనసులో యేదో కీడు శంకిస్తూనే ఫోన్ ఎత్తగానే "నాన్న ఇక లేడు రా...వెంటనే రా" అన్నాడు మామయ్య. అప్పటి నుండి విమానం ఎక్కే దాకా నా మనసు మనసులో లేదు. విండో సీట్ లో నుండి చీకటి మేఘాలను చూస్తున్న నా మనసులోకి చిన్ననాటి ఆలోచనలు అన్నీ ఒక్క సారి మెదలసాగాయి. ఒకటా రెండా...ఎన్నో జ్ఞాపకాలను ఆస్తులుగా ఇచ్చాడు నాన్న. అవి డబ్బుతో కొనలేనివి...చదువుతో నేర్వలేనివి...ఒక మనిషి జీవిత కాలమంత ఖరీదైనవి. నాకు బాగా గుర్తు...ఆ రోజు నా పుట్టిన రోజు. బహుశా ఎనిమిది సంవత్సరాలు నిండాయి అనుకుంటా.. "నాన్నా, ఈ రోజు నా పుట్టిన రోజు. మా ఫ్రెండ్స్ కి చాక్లెట్లు కొనివ్వాలి...డబ్బులు ఇవ్వు" అన్నాను. అప్పుడు నాన్న "ఒరేయ్...పుట్టిన రోజు అంటే ఏమిటో తెలుసా" అన్నాడు. నాకు ఒక్క సారిగా ఏమి చెప్పాలో అర్ధం కాలేదు. ఏదో ఒకటి చెప్పాలి కదా అని "పెద్ద వాడిని అవుతున్నాను అని అర్ధం నాన్నా" అన్నాను. కాదురా..."తిరిగి రాని బాల్యానికి దూరం అవుతున్నావని...తిరిగి రాని లోకాలకి వెళ్ళడానికి దగ్గరగా వెళ్తున్నావని అర్ధం" అన్నాడు. ఆ రోజుల్లో నాన్న అన్న మాటలకు పూర్తిగా అర్ధం తెలిసేది కాదు. నాకు ఏమి సమాధానం చెప్పాలో తెలియక..నాకు అదేమీ తెలియదు నాన్నా...నాకు డబ్బులు కావాల్సిందే అని మొండికేసాను. అప్పుడు నాన్న ఇందాకటి మాటలే మళ్ళీ చెప్పి.."పుట్టిన రోజు మాత్రమే కాదురా..నువ్వు ఎప్పుడూ సంతోషంగా ఉండాలి.." అని నవ్వుతూ చేతిలో డబ్బులు పెట్టాడు. అక్కడ నాన్న ఉద్దేశం నాకు ఏదో చెప్పాలనే తప్ప డబ్బులు ఇవ్వకూడదు అని కాదు. ఇలా అవకాశం వచ్చినప్పుడల్లా నాన్న ఎన్నో చెప్పాలని ప్రయత్నించేవాడు. అవి అప్పటి నా ఆలోచనా స్థాయికి కొంచెం పెద్దవి అవడం వల్ల పూర్తిగా అర్ధం అయ్యేవి కావు.

నాన్నవి చాలా భిన్నమైన ఆలోచనలు. నాన్న వూళ్ళో ఏ శుభకార్యాలకి వెళ్ళే వాడు కాదు. అయినా అమ్మ ఎప్పుడూ పోరు పెట్టేది కాదు. ఒక్కొక్క సారి తప్పదు అనుకున్నప్పుడు తను ఒక్కతే వెళ్ళేది. అందుకే అమ్మ కూడా నాకు చాలా గొప్పగా అనిపించేది. వూళ్ళో చాలా మంది భార్య భర్తలు రోడ్డు మీదే గొడవ పడటం చూసాడు...కానీ అమ్మ, నాన్న మాత్రం ఎప్పుడూ ఒకరి నొకరు పల్లెత్తు మాట అనుకోవడం నేను చూడలేదు. నాన్న కి ఈ ఆడంబరాలు ఇష్టం ఉండేవి కావు. పెళ్ళిళ్ళ పేరిట ఇల్లు గుల్ల చేసుకుని అప్పుల పాలయ్యే వాళ్ళను నేను సమర్ధించనురా..పైకి కనిపించే సంతోషం లోపల ఉండదు. కూతురికి పెళ్ళి చేసే ప్రతి తండ్రి మనసులో ఏమి అలజడి రేగుతూ ఉంటుందో నాకు తెలుసు. పెళ్ళి అనేది రెండు కుటుంబాలు కలిసి పయనించే ప్రస్థానానికి నాంది. దానికి అందరి హడావిడి ఆర్భాటం అవసరం లేదు. ఆ మాట కొస్తే ఏ శుభకార్యం అయినా అంతే. అవి కుటుంబాల మధ్య బంధాన్ని పెంచాలే కానీ...తీర్చలేని బాకీగా మారకూడదు అనేవాడు. ఊరిలో ఎవరికి కష్టం వచ్చినా తనకి తోచిన సాయం చేసేవాడు నాన్న. క్షణం తీరిక లేకుండా తిరుగుతూ ఇంట్లో చాలా తక్కువ సమయం ఉండేవాడు. ఆ విధంగా తాత మిగిల్చిన కొద్దిపాటి పొలం కూడా మెల్లగా కరిగిపోయింది.

కథ

ఇన్ని గొప్ప భావాలున్న నాన్న చదువుకున్నది రెండో తరగతే అంటే నాకు ఎప్పుడూ ఆశ్చర్యంగా ఉండేది. ఊరిలో ఎవరన్నా మంచి మనుషులు చనిపొయ్యారని తెలిస్తే చాలు.. వారి ఇంటికి వెళ్ళి నలుగురి ముందు ఆ చనిపోయిన వ్యక్తి గురించి చాలా గొప్పగా మాట్లాడేవాడు. ఇదే విషయం గురించి చాలా సార్లు నాకు విడమరిచి చెప్పేవాడు--- జీవితంలో ఏమి సాధించావు అనేది ముఖ్యమేరా...కాదనను. కానీ...నువ్వు నీ జీవితాన్ని ఎలా సాగించావు అనేది ఇంకా గొప్ప విషయం. కాటికి సమీపిస్తున్నాను అని తెలిసినప్పుడు మనిషికి కలిగే ఆలోచనలు ఏమిటో తెలుసా "నేను ఎంత మందికి అన్యాయం చేశాను?"... "ఎంత మందికి సహాయం చెయ్యగలిగి కూడా మొహం చాటేశాను?" అని. అప్పుడు ఆ మనిషి మనసులోకి ఎన్ని తక్కువ విషయాలు జ్ఞాపకానికి వస్తే అంత సంతృప్తిగా మరణిస్తాడు. మనిషి సంతృప్తిగా మరణించలేదు అంటే...అతను జీవితంలో నిజమయిన సంతోషం అనుభవించలేదు అనే అర్థం.

"మనం బ్రతికి ఉన్నప్పుడు ఎవరు ఏమి చెప్పినా అందులో వంద శాతం నిజాయితీ ఉండదు. మనిషి చనిపోయినప్పుడే అందరూ నిజాలు మాట్లాడతారు. ఒక మంచి మనిషి చనిపోయిన సందర్భంలో వారి గురించి గొప్పగా చెప్పడం...వారు చేసిన మంచి పనులు స్మరించుకోవడం చాలా అవసరం. పుట్టెడు దుఖంలో ఉండే వారి కుటుంబానికి అది ఎంతో ఓదార్పు నిస్తుంది. నలుగురిలో వారు సాధించుకున్న పేరు ఎంత గొప్పదో తెలియజేస్తూ.. ఇన్నాళ్ళు తాము ఎలాంటి మనిషితో సహవాసం చేసామో తెలుసుకునే సందర్భం చావు. వారి మంచి పనుల స్మరణ మరెంతో మందికి జీవితాంతం స్ఫూర్తి కావాలి. అందుకే ఊరిలో మంచి వారు ఎవరు చనిపోయినా..తప్పకుండా వెళ్ళి ఇంటి ముందు శవం లేవక ముందే వారు చేసిన మంచి పనులు గురించి మాట్లాడి వస్తాను" అనేవాడు నాన్న.

అసలు నీకు ఈ ఆలోచనలు ఎలా వస్తాయి అని నాన్న ని అడిగితే.... "అంతా మీ తాతయ్య గొప్పదనం రా...అని తాను బాగా చిన్నప్పుడే చనిపోయిన తాతయ్య గురించి చెప్పాడు." ఆ రోజుల్లో ఎవరు చనిపోయినా మీ తాతయ్య వచ్చి మాట్లాడే వరకూ శరీరాన్ని కాటికి తీసుకెళ్ళే వాళ్ళు కాదు. కానీ కొంతమంది చనిపోయినప్పుడు మీ తాతయ్య మాట్లాడేవాడు కాదు. ఎవరికీ చెప్పకుండా వేరే వూరు వెళ్ళిపొయ్యే వాడు. అంటే ఆ చనిపోయిన వాళ్ళు ఎప్పుడూ ఊరికి మంచి చేసిన పాపాన పోలేదు అని అర్థం. వారి గురించి గొప్పగా చెప్పలేక అలా చేసేవాడు. అలా కొంత మందికి మీ తాతయ్య అంటే కోపం కూడా... వాళ్ళ ఇంట్లో వాళ్ళ గురించి మాట్లాడలేదు అని. అయినా మీ తాతయ్య అలాంటివి పట్టించుకునేవాడు కాదు. అందరికీ వీలయినంత సాయం చేయడానికి ప్రయత్నించే వాడు. వృధా ఖర్చులు పెట్టకుండా ...పిండి కొద్దీ రొట్టె చేసుకోమని సలహా ఇచ్చేవాడు.

# కథ

ఇంతకీ తాతయ్య చనిపోయినప్పుడు ఏం జరిగింది నాన్నా? ఆయన గురించి ఎవరు మాట్లాడారు? అని ధర్మ సందేహం వెలిబుచ్చాను ఒకసారి. మీ తాతయ్య ఆ విషయం ముందు గానే వీలునామా రాసుకున్నాడు రా... "తాను చనిపొయ్యాక తన గురించి మంగలి మస్తానయ్య మాట్లాడాలని అందులో రాసుకున్నాడు" అన్నాడు. ఇంతలో నేను మళ్ళీ కలగజేసుకుని "వీలునామా అంటే ఆస్తి గురించి కదా నాన్నా రాసేది...ఇలాంటివి కూడా రాస్తారా? " అని అడిగాను అమాయకంగా.. అది విని నాన్న పెద్దగా నవ్వడం నాకు ఇంకా బాగా గుర్తు. పాపం మీ తాత దగ్గర ఏముంది రా..ఇవ్వడానికి....అందరికీ ఇవ్వగా ఆయనకున్న నలభై ఎకరాల్లో చివరగా నాలుగు ఎకరాలు మిగిలింది. నేను ఒక్కడినే కొడుకుని కాబట్టి ప్రత్యేకంగా ఆ విషయం గురించి వీలునామా ఏమీ రాయలేదు" అన్నాడు. "ఇంతకీ మస్తానయ్య ఎవరు నాన్నా..." అని మళ్ళీ అడిగాను. మస్తానయ్య అంటే అప్పట్లో ఊరిలో అందరికీ క్షవరం చేసే మంగలి. ఎవరు పిలిచినా వెళ్ళి వాలిపోయే వాడు. అతనికి పేద..గొప్ప తారతమ్యం తెలియదు. వారు ఏదన్నా ఇస్తే తీసుకునే వాడు..లేదంటే లేదు. తన జీవితాంతం పెళ్ళి కూడా చేసుకోకుండా ఊరికి వేరే మంగలి అవసరం లేకుండా చూసుకున్నాడు. అంతకన్నా నిస్వార్ధపరుడు వేరొకరు ఊరిలోనే లేరు అని మీ తాతయ్య నమ్మకం. చివరికి మీ తాతయ్య, మస్తానయ్యా ఇద్దరూ కొద్ది రోజుల తేడాతో చనిపోయారు. మస్తానయ్య చనిపోయినప్పుడు నేనే మాట్లాడాను. అప్పటి నుండి మీ తాతయ్య వారసత్వం గా నాకు ఇచ్చిన ఈ "మాట్లాడే గౌరవాన్ని" నిలుపుకుంటూ వస్తున్నాను... అన్నాడు.

* * *

ఊరిలో దిగి ఇంటికి వచ్చేసరికి ఊరు ఊరంతా ఇంటి బయట ఉన్నారు. నాన్న శరీరం తెల్లటి వస్త్రాలతో కప్పి ఉంది. ఎంతో ప్రశాంతంగా ఉండే నాన్న వదనం ఎందుకో అలజడిగా అనిపించింది. మామయ్య వచ్చి భుజం మీద ఆప్యాయంగా చేయి వేసి "మీ నాన్న రాసిన వీలునామా రా" అని చేతిలో ఒక కవర్ పెట్టాడు. మళ్ళీ పాత జ్ఞాపకాలు కళ్ళ ముందు మెదలగా మెల్లగా లెటర్ ఓపెన్ చేసి చదవసాగాను... "దిగంబరా...నువ్వు వచ్చినందుకు చాలా సంతోషం. వీలునామా మాట విని నువ్వు ఆశ్చర్యపడి ఉండొచ్చు... మా నాన్న దగ్గర నాకు ఇవ్వడానికి ఏముందా... అని. నిజమే... నా దగ్గర నీకు ఇవ్వడానికి ఏమీ లేదురా...కానీ నాది ఒక చిన్న కోరిక. నా శరీరాన్ని కాటికి తీసుకెళ్ళే లోపు నా గురించి నీ మనసులో ఏముందో మాట్లాడు. నువ్వు ఏది చెపితే అదే నిజం. ఇన్నాళ్ళు నీకు చెప్పని ఒక విషయం ఉంది. అది నేను...మీ అమ్మ ఎలా పెళ్ళి చేసుకున్నాం అనే విషయం... మన ఊరి పూజారి కూతురయిన మీ అమ్మకు అప్పట్లో వేరొకరితో వివాహం కుదిరింది. ఊరంతా చూస్తుండగా...కట్నం లో కొంత డబ్బు తగ్గిందని...మగ పెళ్ళి వారు కోపంగా వెళ్ళిపోయారు. అలా మీ

# కథ

అమ్మ పెళ్ళి ఆగిపోవడంతో మంచాన పడ్డ పూజారి గారి గురించి చెప్పి మీ తాత నన్ను మీ అమ్మని పెళ్ళి చేసుకోమన్నారు. అప్పుడు నేను ఒక్క షరతు మీద ఆ పెళ్ళికి అంగీకరించాను. అదేంటంటే "నా జీవన శైలి కూడా మీ తాతయ్య లాగే ఉంటుంది...అది జీవితాంతం మీకు అభ్యంతరం లేకపోతే పెళ్లి చేసుకుంటానని". దానికి మీ అమ్మ అంగీకరించడంతో మా వివాహం జరిగింది. కానీ నిన్ను ఈ భూమి మీదకి తేవడానికి నేను ఎవరి అనుమతీ తీసుకోలేదు. కాబట్టి ఈ జీవితంలో నేను ఎవరికన్నా సమాధానం చెప్పుకోవాలీ అంటే...అది నీకే. అందరి తండ్రులు ఇవ్వనంత స్వేచ్ఛ నీకు ఇచ్చినా..అందరూ కేటాయించినంత సమయం నీకు ఇవ్వలేదేమో...నీకు పెద్దగా ఆస్తులు సమకూర్చలేకపోయానేమో అని నా బాధ...అయినా నువ్వు స్వశక్తితో పైకి వచ్చావు. అందుకే ఈ రోజు నువ్వు మాట్లాడాలి. నేను జీవితంలో గెలిచానో ఓడిపోయానో చెప్పగలిగిన వాడివి నువ్వే.."

ఉత్తరం చదవడం ముగించి ఉబికి వస్తున్న కన్నీటిని తుడుచుకుంటూ మాట్లాడటం మొదలు పెట్టాను.....

*కొందరు నాన్నలు పిల్లలకు డబ్బు ఇచ్చి ఉండవచ్చు....కానీ నువ్వు డబ్బుతో కొనలేని ఆనందాన్ని రుచి చూపించావు.*

*కొందరు పిల్లలను అతి ప్రేమతో పెంచి ఉండవచ్చు...నువ్వు ప్రేమను పంచడం ఎలానో నేర్పావు.*

*కొందరు పిల్లలకు వారిలా ఉండాలి ...వీరిలా ఉండాలి అని చెప్పి ఉండొచ్చు...నా విషయంలో ఆ "వారు వీరు" నువ్వే అయ్యావు.*

*నువ్వు నాకు ఏమీ చేయలేదనుకుంటున్నావు...కానీ నీ వల్ల సాయం పొందిన వారెందరో నా జీవిత గమనంలో అడుగులై నిలిచారు..*

చెప్పడం ముగించి మరోసారి నాన్న వైపు చూశాను. ఎందుకో ఈ సారి నాన్న వదనం ప్రశాంతంగా అనిపించింది. ఆనందంగా నిట్టూర్చాను...

# Our Proud Sponsors



- ✓ Health Information Technology
- ✓ Software Engineering
- ✓ Data Management
- ✓ Cloud Engineering
- ✓ Identity and Access Management

**Chags Health Information Technology, LLC (C-HIT)**

**Address:** 10500 Little Patuxent Pkwy, Suite 400, 430 Columbia, MD 21044

**Phone:** 1 (301) 850-0630 | **Fax:** 1 (844) 248-9994

www.chitinc.com


SUBBARAYUDU JAKKAMPUDI

REALTOR® • BROKER

SUN PROPERTIES, INC.

(Licensed in Virginia and Maryland)

Phone: 301-258-9094

Cell: 301-919-2416

Fax: 240-823-1966

subbarayuduj@mris.com

www.jakkampudirealty.com

7425 NEEDWOOD ROAD

ROCKVILLE, MD 20855

# అన్నదాత సుఖీభవ !!





రైతన్నా నీవు దేవుడన్నా !

తెల తెల వారే సమయాన
భానుడు అప్పుడప్పుడే తొంగి చూస్తున్న వేళ
కోడి కొక్కో అంటూ తాను లేచి అందరిని నిద్ర లేపే వేళ
శరీరం తన నిన్నటి అలసత్వం నుండి బయట పడుతున్న వేళ
నీ ఈ రోజు ప్రయాణం మొదలుపెడతావు.

జీవితం మీద ఆశతో
మట్టి మీద మమకారంతో
కుటుంబం మీద ప్రేమతో
అన్నదాత అనే తృప్తితో
పొలం దారి పడతావు.

ఎండ అనక వాన అనక
రాత్రి అనక పగలు అనక
లాభం అనక నష్టం అనక
కూడు అనక గుడ్డు అనక
నీ స్వేదం చిందిస్తావు.

చిరుజల్లుతో సంతోషపడుతూ

వరదతో భయపడుతూ

పైరు గాలితో ఆహ్లాదం ఆస్వాదిస్తూ

ఉప్పెన గాలితో ఉక్కిరి బిక్కిరి అయిపోతూ

మట్టి పదునుగా ఉంటే చిరునవ్వు చిందిస్తూ

సహకరించకుంటే దిగాలు పడుతూ

పంటలను పండిస్తావు .

వ్యయ ప్రయాసల కోర్చి పండించినాక

ఎక్కడ అమ్ముకోవాలో తెలియక

ఎంతకి అమ్ముకోవాలో అర్థం కాక

ఏమి చేయాలో పాలుపోక

ఎవరో మధ్యవర్తి చేతిలో పెడతావు.

లాభం నష్టం

బరువు బాధ్యత

ప్రకృతి వికృతి

నిన్ను అప్పుల్లో నెడుతుంటే ..

జనాలు

ఆ కులం ఈ కులం

ఆ మతం ఈ మతం

ఆ పార్టీ ఈ పార్టీ

అని ఉద్రేకం, ఆక్రోశం పెంచుకుని తన్నుకు చస్తారే తప్ప- కుల,మత,లింగ,రాజకీయ అనే తారతమ్యం లేకుండా అందరికి భోజనం పెట్టే రైతన్న పుట్టెడు దుఃఖంలో ఉంటే పట్టించుకునే నాధుడే లేడా!

పాఠకులారా, ఇప్పటికైనా మీ కులం మీ మతం మీ జాతి అంటూ మీరు వృధా చేసే సమయంలో కొంచెం సమయం అయినా మీకు పట్టెడన్నం పెట్టే, మన దేశానికి వెన్నెముకలా నిలిచే మన రైతన్నకి ఏమైనా చేయాలనే కొత్త ఆలోచన చేస్తారని ఆశిస్తూ. . . . .

**రైతన్నకు వందనం.**

(వ్యవసాయ కుటుంబం లో పుట్టి పెరిగి, రైతుల కష్టనష్టాలు దగ్గరగా చూస్తూ నా మనసులో గూడు కట్టుకుపోయిన భావన, వేదనకి అక్షరరూపమే నా ఈ తొలి రచన. )

ఒక రైతు బిడ్డ .. వెంకట కృష్ణ

# ఉరకలేసే ఉత్సాహంతో ఉగాది ఉత్సవం

## TAM ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది, శ్రీరామనవమి వేడుకలు

చూడ చక్కని సంప్రదాయబద్ధమైన చీర కట్టుతో అతివల సవ్వడి....షడ్రుచుల సమ్మేళనంతో ఉగాది పచ్చడి... శ్రీరామనవమి పండుగను తలపిస్తూ వడపప్పు, పానకం... మంగళకరమైన పండితుల వేద మంత్రోచ్చారణ...మనసుకి హాయి గొల్పుతూ చిన్నారుల ఆటపాటలు...సంగీత సమ్మోహనాస్త్రాలతో పాటల మాంత్రికుడు థమన్ ఆధ్వర్యంలో విభావరి..చవులూరించే రుచులతో విందు భోజనం...ఇలా ఆద్యంతం ఆస్వాదించే విధంగా ఆనందకరంగా సాగాయి "TAM ఉగాది, శ్రీరామనవమి" వేడుకలు.

మే 1, 2016 న ఇలానోర్ రూస్వెల్ట్ హైస్కూల్లో జరిగిన ఈ వేడుకలకు 1200 వందలకు పైబడి మేరీలాండ్ చుట్టు పక్కల నుండి తెలుగు మిత్రులు తరలి వచ్చారు. రాత్రి 11 గంటల వరకు జరిగిన ఈ వేడుకలకు మరునాడు పాఠశాలలకు, ఉద్యోగాలకు వెళ్ళే అవసరం ఉన్నా కూడా సభికులు ఎంతో ఉత్సాహంతో మంత్రముగ్ధులై థమన్ సంగీత పారవశ్యంలో మునిగి తేలారు.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తానా అధ్యక్షులు శ్రీ జంపాల చౌదరి గారు, ముఖ్య అతిథిగా తానా వైస్ ప్రెసిడెంట్ శ్రీ సతీష్ వేమన గారు విచ్చేసారు. తెలుగు దనంతో నిండిన వాతావరణం చూడ ముచ్చటగా ఉందని వారు తెలియజేసారు. ఇంకా ఈ కార్యక్రమానికి GWTCS, CATS, వారధి మొదలగు తెలుగు సంస్థల నుండి ప్రతినిధులు హాజరై తెలుగు వారి ఐకమత్యాన్ని చాటారు. ఈ సందర్భంగా TAM ప్రెసిడెంట్ శ్రీ కూకట్ల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం సుసాధ్యం చేయడానికి నిర్విరామ కృషి చేసిన ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, కోర్ కమిటీ మెంబర్లకు, ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేసారు.



ఉగాది ప్రవచనాలతో ప్రారంభమయిన కార్యక్రమం సాంస్కృతిక కార్యక్రమాలతో కొనసాగింది. ఎంతో శ్రద్ధాసక్తులతో అభ్యాసం చేసిన పిల్లలందరూ తమ నాట్య విన్యాసాలతో, ఆటపాటలతో, నాటికలతో సభికులను అలరించారు. అతి తక్కువ సమయంలో చక్కటి సాధనతో అమోఘమైన వారి ప్రదర్శన తల్లిదండ్రులు, శిక్షకులకు గర్వ కారణంగా నిలిచాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ముగిసిన అనంతరం "పారడైజ్ ఇండియన్ కుజీన్" వారి సౌజన్యంతో నోరూరించే రుచులతో, తెలుగింటి పిండి వంటల ఘుమఘుమలతో విందు భోజనం అందరినీ ఆనందపజేసింది. పూర్ణం, లడ్డూ, బెల్లం పరమాన్నం, పొడులు, పచ్చళ్ళు, వెజిటబుల్ పలావు, పప్పు, రసం, వంకాయ వేపుడు, అప్పడం, దద్ధోజనం, గడ్డ పెరుగు మొదలగు రుచులతో అమ్మ చేతి పండుగ వంటలను తలపించాయి.

విందు భోజనం అనంతరం అందరూ ఎంతో ఆసక్తిగా ఎప్పుడెప్పుడా అని కొన్ని వారాలుగా ఎదురు చూసిన థమన్ సంగీతపు జల్లులు మొదలయ్యాయి. తెలుగు రాష్ట్రాల నుండి విచ్చేసిన పేరెన్నికగన్న గాయనీ గాయకులు శ్రీ కృష్ణ, దీపక్ సుబ్రహ్మణ్యం, దీపు, సమీర, గీతా మాధురి మొదలగు వారు ఆలపించిన మెలోడీ, మాస్ గీతాలు యువతీ యువకులను మరో లోకానికి తీసుకెళ్ళాయి. ఈ కార్యక్రమం ఆద్యంతం సభికులను ఉత్సాహ పరుస్తూ గాయకులు నడిపించిన తీరు అందరినీ పరవశులను చేసింది. సభికుల కోరిక మేరకు సంగీత దర్శకులు థమన్ సయితం పాటలు పాడి అలరించారు. చివరిగా జనగణమన గీతాలాపనతో కార్యక్రమం విజయవంతగా ముగిసింది. ఎన్నో తీపి గుర్తులు మోసుకుంటూ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ సంతృప్తిగా ఇళ్ళకు పయనమయ్యారు.







Telugu Association of Maryland
DR. GERALD L. BOARMAN
AUDITORIUM
INDIA
Lycamobile





TAM
స్వాగతం!
సుస్వాగతం!!
TELUGU ASSOCIATION OF MARYLAND
Telugu Association of Maryland


TAM


TAM

# Our Proud Sponsors


VTECH

- ✓ Application Performance Improvement
- ✓ Risk Management
- ✓ Robustness of Application
- ✓ Scalability and Flexibility
- ✓ Budgetary Benefits
- ✓ Staff Augmentation

3525 H Ellicott Mills Dr,
Suite # 106, Ellicott City
MD 21043
Phone: 415-797-7219
Email: harsha@vtech-llc.com
http://www.vtech-llc.com

KIDDIE ACADEMY®
EDUCATIONAL CHILD CARE

Mamatha Dasari
9845 Greenbelt Rd, Lanham, MD 20706
Phone: 240-241-4925 | Cell: 443-765-8382
http://KiddieAcademy.com/lanham

# నాన్న..



## June 18, 2016 న పితృ దినోత్సవం సందర్భంగా

నాన్న...

తొమ్మిది నెలలు మోసిన అమ్మ ఎంత గొప్పదో, తను మోయకపోయినా అంతే ప్రేమ చూపించగల నాన్నని మాత్రం తక్కువ చేస్తుంది సమాజం. కానీ జీవితంలో నాన్నంటే ఒక ధైర్యం. "ఏది ఎమైనా, నాన్న ఉంటే ఆదుకుంటారు" అన్న నమ్మకం. నాన్న మనకి జీవితంలో మొదటి గురువు, స్నేహితుడు.

తన పిల్లలు పెరిగి పెద్దవాళ్ళు అయ్యి, తమ కాళ్ళ మీద తాము నిలబడేంత వరకు ఆ తండ్రి పడే కష్టం, అమ్మ పడిన పురిటి నొప్పులతో సమానం అని నాకు అనిపిస్తుంది. తమ పిల్లలని బాధ్యత గల మనుషులుగా తీర్చి దిద్దడం చాలా కష్టం ఐనా ఎంతో ఇష్టంగా చేస్తాడు నాన్న.. తనకన్నా బాగా ఎదగాలని కోరుకోని తండ్రి ఉండరు. అందుకోసం ప్రతీక్షణం పరితపిస్తూ ఉంటాడు..

అలాంటి నాన్న నుంచి మనం ఏం నేర్చుకుంటున్నాం..? అనే ప్రశ్నకి సమాదానం... "అన్నీ !". నాన్న చేసే ప్రతీ పని, ప్రతీ మాట పిల్లల మీద ప్రభావం చూపుతుంది..

నాకు తెలిసిన ఒకాయన బాగా సిగరెట్టు కాల్చేవారు.... ఓ సారి వాళ్ళ పిల్లాడు అది చూసి తను కూడా కాల్చడానికి ప్రయత్నించాడు అప్పుడు..

నాన్న: రేయ్ ఏం చేస్తున్నావ్.. ?

పిల్లాడు: సిగరెట్టు కాలుస్తున్నా నాన్నా...

నాన్న: చిన్న పిల్లాడివి ఇలాంటి పనులు చెయ్యకూడదు పడేసెయ్

పిల్లాడు: ఒహో ఐతే పెద్దయ్యాక చెయ్యొచ్చా నాన్న.. ?

ఏం సమాదానం చెప్పాలో తెలియక తికమక పడడం తండ్రి వంతయ్యింది..

మనం చెప్పే ప్రతి మాట, చేసే ప్రతి పనీ పిల్లలకి ఎదో ఒకటి మంచో/చేడో నేర్పిస్తుంది.

అందుకని మీరు చేసే ప్రతి తప్పు/ఒప్పులకి అదే పని మీ పిల్లలు చెస్తే మీరు ఎలా స్పందిస్తారో ఆలోచించి చెయ్యండి.. బాధ్యతగా ఉండండి..

*మా నాన్న చెప్పిన ఒక మంచి మాట:* మనం చేసిన మంచిపనులు ఊరికే పోవు.. ఏదో ఒక రోజు ఏదో ఒక రూపంలో తిరిగి మనకి మంచి చేస్తుంది.

– స్వాతి రంగ

# బాల్య స్మృతులు

స్వాతి రంగ

## (నా హిందీ.. మా నాన్న తంటాలు..)

నేను తెలుగు మీడియం అవడం వల్ల నాలుగో తరగతి వరకు హిందీ బొత్తిగా తెలీదు. ఐదో తరగతిలో అనుకుంటా.. మొదటి సారి హింది చూసా.. మొదటి రోజు

మా హిందీ టీచర్: ఎవరికైనా హిందీ తెలుసా ..

నేను: తెలుసు టీచర్..

టీచర్: ఏం తెలుసు చెప్పు

నేను: సువ్వర్

టీచర్: ఏంటది.. అంటే ఎంటో తెలుసా.. ?

నేను: తెలుసు టీచర్.. సువ్వర్ అంటే బంగారం అని

మా టీచర్ కి ఏం మాట్లాడాలో తెలీలేదు

ఏదైనా అల్లరి చేసినప్పుడు మా నాన్న సువ్వర్ అని తిట్టేవారు మా తమ్ముడిని.. చాలా రోజులు మాకు అర్థం అయ్యేది కాదు.. నాన్నని అడగాలంటే భయం మరి.. కాస్త ధైర్యం చేసి అడిగితే.. సువ్వర్ అంటే హిందీలో బంగారం తల్లి అని సరదాగా చెప్పారు నాన్న... నేనేమో అది పట్టేసుకుని క్లాసులో వాడేసా.. ఆ తరువాత మళ్ళీ మా తమ్ముడు చెప్తే కానీ అర్థం అవలేదు అసలు అర్థం ఏంటో అని !

అలా మొదలైన నా హిందీ ప్రస్థానం ఇప్పటికీ సాగుతూనే ఉంది..

అదేంటో తెలీదుకాని హిందీ అంటే పెద్దగా ఇష్టం కూడా ఉండేది కాదు. ఎప్పుడూ అంతంత మార్కులే వొచ్చేవి.. స్కూల్లో టీచరు, ఇంట్లో నాన్న.. బాగా వాయించి పెట్టినా.. మనకి మార్కులు మాత్రం వందకి ముప్పై మాత్రమే.. ఒక్కో పాఠం కనీసం వంద సార్లు రాయించేవాళ్ళు నాతో.... ఐనా అంతే.. సరే ఇంక దీనికి నేర్పించడం సుద్ద దండగ అనుకుని వదిలేసారు నాన్న.. అలాంటి నేను పదవ తరగతి పరీక్షలకి వెళ్తుంటే.. మా నాన్న చెప్పిన మాట: ఈసారి కుడా అవే ముప్పై ఐనా తెచ్చుకో తల్లీ అని..

ఇంతలో resultsరానే వచ్చాయి .. ముందు చూసేది హిందీ మార్కులే కదా మరి.. మనకి వంద కి ఎనభై ఆరు వచ్చాయ్.. మా నాన్న ఒక పది సార్లు చెక్ చేసారు ఇవి నావేనా కాదా అని..

పాపం మా హిందీ టీచర్ ఎక్కడున్నారో కాని చాల కష్టపడ్డారు నాకు ఆ మార్కులు రావడనికి ...

ఐనా మనం మాత్రం ఆ హిందీ ని ఆ మార్కుల వరకే చదివి వదిలేశాం.. ఇప్పటికీ హిందీ సినిమా వస్తే sub titles లేకుండా చూడలేను..

కథ

# హంస లేఖ

- రాజశేఖర్ చెరుకూరి

బయట గేటు చప్పుడయితే కిటికీ లోంచి తొంగి చూసా.. ఇంత ప్రొద్దున్నే ఎవరబ్బా అనుకుంటూ. తీరా చూస్తే మా వినయ్ గాడు. ఈ వేళప్పుడు వాడి రాక కొంచెం ఆశ్చర్యమే. సాదరంగా ఇంట్లోకి ఆహ్వానించాను. ఏదో హడావిడిలో ఉన్నట్లు ఉంది వాడి వాలకం చూస్తే. ఎప్పుడూ రావడంతోనే నవ్వుతూ పలకరించే వీడు ఈ రోజు ఏదో తప్పు చేసిన వాడిలా ఆముదం ముఖం పెట్టుకొని ఉండటం వింతగా ఉంది. ఏంట్రా నీ వాలకం.. అంతా కులాసాయేనా? అని అడిగాను. నా నుంచి ఏదో రియాక్షన్ కోసం ఎదురుచూస్తున్న వాడిలా ఉంది వాడి వరస చూస్తే. వాడు దేనికోసం చూస్తున్నాడో నాకు అర్థం కాక తికమకగా అనిపించింది. ఇంతలో వాడే "జరిగిన దానికి సారీ రా" అన్నాడు. దేనికిరా? ఏమయ్యింది? అన్నాను.. ఇంకా నా మనసులోని సందిగ్ధతకు సమాధానం దొరకక. అరేయ్ సుందర్, "మొన్న రాత్రి న్యూ ఇయర్ రోజు జరిగిన దానికి సారీ రా" అన్నాడు. ఈ మాటలకు నా కన్ఫ్యూజన్ పరాకాష్టకి చేరింది. మళ్ళీ ఆలోచించాను. మొన్న రాత్రి మగ జాతి అంతా కలిసి మందు పార్టీ చేసుకున్నాం. అందరం బాగా ఎంజాయ్ చేసాం .. చివరికి ఇల్లు ఎలా చేరామో కూడా తెలియలేదు. ఆ పార్టీలో అంత సారీ చెప్పాల్సిన విషయాలు ఏమున్నాయో నాకు గుర్తులేదు.

"ఏరా, నా పెగ్గు ఏదన్నా నేను చూడకుండా తాగేసావా?" నిజం చెప్పు అన్నాను. అడిగానన్న మాటే కానీ....నా ప్రశ్న నాకే చిరాగ్గా అనిపించింది. ఇంక ఏమాత్రం ఉండబట్టలేక, ఒరేయ్ వినయ్ నువ్వు సూటిగా చెప్పకపోయావంటే ఈ స్మార్ట్ ఫోన్ తో నీ తల పగలగొడతా అన్నాను.

ఇంతలో నా శ్రీమతి లేఖ కాఫీ ట్రేతో పాటు వచ్చింది లోపల్నుంచి "బాగున్నరా అన్నయ్య...శశి ని తీసుకురాలేదా" అంటూ..లేఖ ని చూస్తూనే లేచి నిల్చున్నాడు వినయ్ "సారీ చెల్లెమ్మా" అంటూ...ఇంక నా పిచ్చి పీక్స్ కి చేరింది. ఒరేయ్ వినయ్...ఎమయ్యిందిరా నీకు? పొద్దున్నే "సారీ వ్రతం" ఏమన్నా మొదలెట్టావా...కనిపించిన వారందరికీ సారీ చెప్తున్నావు.. అన్నాను. లేఖ కి కూడా అర్థం కాక, "దేనికి అన్నయ్యా సారీ చెప్తున్నారు" అంది ఆశ్చర్యంగా. మొన్న న్యూ ఇయర్ రోజున మ్యూజిక్ షో దగ్గర జరిగిన విషయం నాకు నిన్ననే తెలిసిందమ్మా..శశి తరఫున "అయాం రియల్లీ సారీ" అన్నాడు. అయితే వీడు మాట్లాడుతున్నది మా పార్టీ గురించి కాదన్న మాట... ఇంతకీ వినయ్ చెబుతున్న విషయం ఏమిటబ్బా అని నా క్రియేటివివ్ థింకింగ్ కి మళ్ళీ పదును పెట్టాను... మీరు భలే వారు అన్నయ్యా...ఆ మాత్రం చిన్న విషయానికి మీరు సారీ చెప్పడం ఏమీ బాగోలేదు. మీరు కాఫీ తాగేలోపు నేను టిఫిన్ తయారు చేస్తాను అని చక చకా వెళ్ళిపోయింది లేఖ.

ఇంకా నా బుర్రకి పదును పెట్టే ఓపిక లేక "ఒరేయ్ వినయ్ నీకు దండం పెడతా..ఇలా పొద్దున్నే పజిల్స్ తో చంపకుండా ..ఏమి జరిగిందో చెప్పి ఏడువు." అన్నాను. వినయ్ చెప్పడం మొదలెట్టాడు... నీకు ఈ విషయం ఇంకా చెల్లెమ్మ చెప్పలేదంటే ఆశ్చర్యంగా ఉందిరా.. మొన్న డిసెంబరు 31న లేడీస్ అందరూ మ్యూజిక్ షో కి వెళ్ళారు కదా గుర్తుందా? అన్నాడు వినయ్. గుర్తు ఉండటం ఏమిటి రా...లేఖని అక్కడ షో జరిగే ప్లేస్ లో వదిలి పెట్టి నేను మన జెంట్స్ పార్టీకి వచ్చాను కదా అన్నాను. అవును రా...''కానీ ఆ రోజు మ్యూజిక్ షో కి చెల్లమ్మ వెళ్ళలేదు అని నీకు తెలియదేమో'' అన్నాడు వాడు. నాకు ఆశ్చర్యం ప్రకటించే ఓపిక లేదని వాడికి అర్థం అయినట్లు ఉంది.





అవునురా... దానికి కారణం శశి. ఆ రోజు ఫేస్ బుక్ లో శశి బాగా 'లైక్' చేసే డ్రెస్ డిజైనర్ ఎవరో కనపడి తన ఫ్రెండ్ కి ఒక 'వి.ఐ.పీ టిక్కెట్ కావాలని అడిగిందట. ఇంకేముంది శశి తన దగ్గర ఒక టిక్కెట్ ఉంది అని ఆమెకి ఇచ్చిందట. వాడు అలా చెప్తుండగానే మధ్యలో ఆపి "ఇందులో సారీ చెప్పే విషయం ఏముందిరా" అని బుర్ర గోక్కుంటూ అడిగాను.. అక్కడేరా అసలు విషయం ఉంది. నేను ఎంతో కష్టపడి రెండు 'వి.ఐ.పీ టిక్కెట్లు సంపాదించి శశి కి ఇస్తే అందులో ఒక టిక్కెట్టు ఇచ్చేసింది శశి అన్నాడు వినయ్. అవునా..మరి వీళ్ళు ఎలా వెళ్ళారు? క్వశ్చెన్ మార్కు ఫేసు పెట్టి అమాయక చక్రవర్తిలా అడిగాను. శశి తన దెగ్గర ఒకటే టిక్కెట్టు ఉందని వేరే టిక్కెట్టు తన ఫ్రెండుకి ఇవ్వాల్సి వచ్చింది అని చెప్పి

చెల్లెమ్మని ఇంటికి పంపిందట అన్నాడు. ఒక్కసారి నా మైండ్ బ్లాంక్ అయ్యింది. షో కి వెళ్ళకపోవడం పెద్ద విషయం కాదు. కానీ అక్కడి దాకా వెళ్ళి తన టిక్కెట్టు మీద ఇంకొకరు వెళ్ళడం ..తను ఇంటికి రావడం లేఖని బాధపెట్టి ఉంటుందేమో అని నా ఫీలింగ్. అయినా వినయ్ కి తన ముఖంలో మార్పులు కనిపించకుండా "అదేమీ ఫర్లేదు లేరా" ఈ సారి మళ్ళీ వెళ్ళొచ్చులే అనేసి "ఇంకేమిటిరా విశేషాలు" అని టాపిక్ డైవర్ట్ చెయ్యడానికి ప్రయత్నించాడు. ఈ విషయం మీదే సారీ చెప్పడానికి వచ్చాను రా ..అర్జెంట్ పని ఉంది ఈ సారి వచ్చినప్పుడు భోజనం కూడా చేస్తాను అని చెల్లెమ్మకు చెప్పు... అని సమాధానం కోసం చూడకుండా వెళ్ళిపొయ్యాడు. వాడి వాలకం చూస్తే బాగా ఫీలయ్యినట్లు తెలుస్తుంది.

సుందరం ఆలోచిస్తున్నాడు... అసలు లేఖకి ఇలాంటి షోలకు వెళ్ళడం ఇష్టం లేకపోయినా..తనే బలవంత పెట్టి పంపించాడు. తీరా ఇలా జరిగేసరికి లేఖ ఎంత బాధపడిందో అని ఫీలయ్యాడు. తనకు కనీసం ఈ విషయం చెప్పకపోవడం కేవలం లేఖ గొప్ప సంస్కారానికి తార్కాణం. ఆ రోజు రాత్రి తను తాగిన మత్తులో వచ్చి కనీసం షో ఎలా ఉందో కూడా కనుక్కోలేదు. మరుసటి రోజు అడిగితే "బాగుందండి" అని చెప్పేసి ఏదో పని ఉందంటూ వంటగదిలోకి వెళ్ళిపోయింది. లేఖ డిగ్రీ వరకూ చదువుకుని ఇంటి బాధ్యతలు చూసుకునే సగటు ఇల్లాలు. ఎంతో చురుకైనది. అందరినీ గౌరవిస్తూ అందరితోనూ కలిసి పోతుంది. నేను, వినయ్ చిన్నప్పటి నుంచి ప్రాణ స్నేహితులమని తనకి తెలుసు. వినయ్, నేను కలిసి చదువుకున్నాము. మా ఇంటి పరిస్థితులకు ఒక్కొక్క సారి స్కూలు ఫీజు కట్టడం కూడా కష్టమయితే వినయ్ వాళ్ళ నాన్నని బ్రతిమాలిమరీ ఎన్నోసార్లు నా చదువు ఆగిపోకుండా చేసాడు. అలాగని వినయ్ వాళ్ళు ఏమీ బాగా ఉన్నవారు కాదు. వారిదీ మధ్య తరగతి కుటుంబమే. ఈ రోజు ఇద్దరం ఒకే ఊరిలో బ్యాంకు ఉద్యోగాల్లో స్థిరపడ్డాము. వినయ్ చాలా సున్నిత మనస్కుడు. శశి కొంచెం ఉన్నత కుటుంబం నుంచి వచ్చింది. సాఫ్ట్ వేర్ జాబు చేస్తుంది. కొంచెం దుడుకు స్వభావం. ముందుగా నాకు పెళ్ళి అయ్యింది. తరువాత కొద్ది రోజులకే వాడికి కూడా శశితో పెళ్ళి అయింది. వాడికి పెళ్ళి కాక ముందు ఎక్కువగా మా ఇంట్లోనే భోజనం చేసేవాడు. అలా లేఖకి కూడా వినయ్ అన్నయ్య లాగా చేరువ అయ్యాడు. వినయ్ పెళ్ళి అయ్యాక ..శశి స్వభావం వల్ల మా మధ్య ఇదివరకులా రాకపోకలు లేవు. అప్పుడప్పుడు మాత్రమే ఒకరి ఇంట్లో ఒకరం కలుస్తున్నాం. నాకు, వినయ్ కీ ఉన్న స్నేహం గురించి లేఖ కి బాగా తెలుసు కాబట్టి తను ఎప్పుడూ శశితో సఖ్యంగా ఉండటానికి తన వంతు కృషి చేస్తుంది. శశి ఇష్టాఇష్టాలు, ఉద్యోగ విశేషాలు అడిగి మాటలు కలపడానికి ప్రయత్నిస్తుంది. అయినా ఇప్పుడు ఇలా జరగడం చూస్తే నాకూ, వినయ్ కి యే ప్రమేయం లేకుండానే విధి మా మధ్య ఎంత దూరం పెంచుతుందో అని భయమేసింది.

ఇది జరిగిన రెండు నెలలకు మంచి కబురు తెలుపుతూ ఒక ఉత్తరం వచ్చింది. రాష్ట్రస్థాయిలో "మహిళా వికాస్" సంస్థ వారు నిర్వహించిన పోటీలలో లేఖ డిజైన్ చేసిన "తెలుగు పద్యాలు, ఉపమానాలు" యాప్ కి మొదటి బహుమతి వచ్చిందని... నాలుగు రోజుల్లో వైజాగ్ లో లేఖకి సన్మానమని .. కుటుంబసభ్యులందరికీ ఆహ్వానం అని.. దాని సారాంశం. ఏదో కాలక్షేపానికి 'లాప్ టాప్' కావాలంటే కొనిచ్చాడు కానీ..లేఖ అది ఇంత చక్కగా ఉపయోగించుకుంటుందని నేను ఊహించలేదు. నా మనసు ఎంతో సంతోషంతో నిండిపోయింది. లేఖని గట్టిగా హత్తుకుని నా శుభాకాంక్షలు తెలియజేసాను.

సన్మానం రోజు వైజాగ్ చేరాము. ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళ సంక్షేమ శాఖ మంత్రి గారు విచ్చేశారు. మంత్రి గారు లేఖ కి శాలువా కప్పి సన్మానం చేసి ప్రసంగించవలసిందిగా కోరారు. ఇంట్లో తక్కువ మాట్లాడే లేఖ స్టేజి మీద ఎలా మాట్లాడుతుందో అని నేను ఉత్సుకతతో ఎదురు చూస్తుండగా మెల్లగా మాట్లాడటం మొదలుపెట్టింది.. "చిన్నప్పటి నుంచి నా తల్లిదండ్రులు నా చదువు విషయమై ఎంతో బాగా ప్రోత్సహించేవారు...మా నాన్న గారి ఆరోగ్యం బాగోకపోవడం మరియు కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల డిగ్రీ తరువాత పై చదువులు చదవించలేక మా నాన్న నాకు వివాహం జరిపించారు. నా తండ్రి కంటే గొప్పగా ప్రేమించే మనిషి నాకు భర్తగా

లభించడం నా పూర్వ జన్మ సుకృతం. ఇక నా ఈ విజయానికి ముఖ్య కారణం నా స్నేహితురాలు శశి. తను హైదరాబాదులో సాఫ్ట్ వేర్ సంస్థలో ఉద్యోగినిగా చేస్తూనే ఇంటి బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ నాకు ప్రేరణగా నిలిచింది. ఈ ముగ్గురికీ ఈ బహుమతి అంకితం చేస్తున్నాను." అని ముగించింది. లేఖ ప్రసంగం పూర్తి అయిపోయినా నా మనసు ఇంకా అందులో నుంచి బయటపడలేదు. తనను అవమానించిన శశి గురించి లేఖ అంత గొప్పగా ఎలా చెప్పగలిగింది? నీటిని వదిలి పాలను మాత్రమే సేవించగల హంస గుర్తుకు వచ్చింది లేఖని చూస్తుంటే. ఒక మనిషిలోని చెడు వదిలిపెట్టి మంచిని మాత్రమే గ్రహించడానికి మన మనసు ఎంతో గొప్పది కావాలి అనిపించింది. లేఖ నా భార్య అయినందుకు గర్వంతో గుండె ఉప్పొంగింది.

వైజాగ్ నుంచి ఇంటికి వచ్చిన మర్నాడే వినయ్ నుంచి ఫోన్ వచ్చింది. ఒరేయ్ సుందర్..నిన్న చెల్లెమ్మ సన్మానం లైవ్ లో చూసాము రా... చాలా హాపీగా అనిపించింది. ఈ రోజు మీ ఇద్దరికీ మా ఇంట్లోనే డిన్నర్ అని చెప్పాడు. ఇప్పుడు ఎందుకురా.. అని అనే లోగా..."అన్నయ్యా! మీరు, వదిన తప్పకుండా రావాలి.. ఈ రోజు మా పెళ్లి రోజు" అని అవతల నుంచి శశి మాటలు ఫోన్ లో వినపడ్డాయి. ఆమెలో ఇంత మార్పుకు కారణం నాకు అర్థం అయినా.. ఆ విషయం బయటకు తెలియనివ్వకుండా "తప్పకుండా వస్తామమ్మ" అని చెప్పాను. మళ్ళీ నేను,వినయ్ "నిజంగా" దగ్గరవబోతున్నాం అనే ఆనందంతో నా "హంస" లేఖకి మనసులోనే థాంక్స్ చెప్పుకున్నాను.

icore Infotech

- IT Consulting
- Application Development
- IT Training (Class Room & Online)
- Health Information Technology
- Search Engine Optimization

## ICORE INFOTECH INC

8726 Town and Country Blvd, Suite 101
Ellicott City, MD 21043
Phone: 301-221-6677 | hr@icoreinfotech.com

Primatech Solutions Inc
Success Comes with Connectivity

## Primatech Solutions Inc.

6152 Golden Bell Way, Columbia MD 21045
Phone: (516) 850 8949
www.primatechna.com
Contact: anitha@primatechna.com

Valsatech
Your Software Quality Advocate

WE INNOVATE | WE IMPLEMENT | WE IDEATE

8726 Town and Country Blvd, Suite #202
Ellicott City MD, 21043
Phone: 410-720-2422 | Fax: 443-288-2222
E-mail: info@valsatechcorp.com
http://valsatechcorp.com

CURIE LEARNING
learning with the leader ...

- Pre-K , Kindergarten and Grade-1 Enrichment Program
- Grades 2-12 Enrichment Program
- Grades 2-12 Advanced Program
- PSAT / SAT / ACT / CO-GAT Courses
- English Writing Program

www.curielearning.com

3240 Corporate Ct C,
**Ellicott City**, MD 21042
Phone : (443) 325-5298

13202 Executive Park Terrace,
**Germantown**, MD 20874
Phone : (443) 325-5298

yuva DANCE ACADEMY

- ✓ Bollywood Fusion
- ✓ Kathak Classical
- ✓ Bollywood Zumba
- ✓ Garba

## YUVA Dance Academy

3240 Corporate Ct Suite E, Ellicott City, MD 21042
Phone: 410 236 4567 | 571 499 8645
http://www.yuvadanceacademy.com

# TAM బాడ్మింటన్ పోటీలు

శారీరక మరియు మానసిక ఉల్లాసాన్నిచ్చే అత్యద్భుతమైన సాధనం క్రీడలు. మండు వేసవిలో మనసుకి ఉత్సాహం కలిగించే విధంగా TAM బాడ్మింటన్ పోటీలకు పంపిన ఆహ్వానానికి అతి తక్కువ సమయంలోనే విశేష స్పందన లభించింది. జులై 16న "ట్విన్ బ్రూక్ రీక్రియేషన్ సెంటర్" లో జరిగిన ఈ ఆటల పోటీల్లో మొత్తం 14 పురుషుల జట్లు, 8 మహిళల జట్లు పోటీపడగా... పోటీలను తిలకించడానికి వచ్చిన వారి కరతాళధ్వనుల మధ్య ఆటలు జయప్రదంగా సాగాయి.

పురుషుల జట్లలో సురేష్ రాజగోపాలన్, సిబి మాథ్యుల జట్టు సుధీర్ గంగవరపు, అభితేజ్ ల జట్టు పై గెలిచి మొదటి స్థానంలో నిలిచింది. అలాగే హోరాహోరీగా జరిగిన మహిళల ఫైనల్ పోటీలో అషిత, రాజేశ్వరిల జట్టు కవిత, హరితల జట్టుపై జయకేతనం ఎగురవేసి మొదటి స్థానం సాధించింది.

విజేతలకు బహుమతులను స్పాన్సర్లు "NRI Desi Charms" మరియు సోమ బర్మన్లు అందజేసారు.



చివరగా TAM అధ్యక్షులు కూకట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తి పెంచే ఇటువంటి పోటీలు జరగడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బాడ్మింటన్ పోటీలను ఇంత గొప్పగా నిర్వహించడానికి కారణమైన TAM స్పోర్ట్స్ విభాగ సభ్యులు కోట్ల తిప్పారెడ్డి, యర్రం వెంకట రెడ్డి, తుళ్ళూరి రామారావు లను అభినందించారు. అలాగే ఈ కార్యక్రమం ఆద్యంతం ఎంతో క్రమశిక్షణతో నిర్వహించడానికి కారణమైన TAM సభ్యులు రామకృష్ణ గంగవరపు, మురళి బచ్చు, అప్పారావు పాతూరి, ప్రమోద్, రామకృష్ణ కనుగంటి, రావు కనకమేడల, గణేష్ సబ్బవరపు, షేక్ కరీం, సుమ దొంగ, హర్ష పేరమినేని, శ్రీనాధ్ కాండ్రు, సామినేని శ్రీనివాసరావు,సురేష్ గెడ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాగే ప్రతి యేటా వివిధ క్రీడల్లో పోటీలు నిర్వహించుకోవాలని తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.




TAM


TAM





# ఏడాది పాపాయి .. TAM



**హృ**దయం నిండా ఆశయంతో మది నిండా సేవాభావంతో .. తెలుగు వారికి చేయూతే పరమావధిగా, తెలుగుదనం పరిరక్షణే ధ్యేయంగా సరిగ్గా నేటికి సంవత్సర కాలం క్రితం నా నాయకత్వంలో పెక్కు మంది మిత్రుల తోడ్పాటుతో వచ్చిన ఈ ఆలోచనకి రూపమే TAM అని చెప్పడానికి గర్విస్తున్నాను. ఏ ఆశయంతో TAM ని స్థాపించామో దానిని గౌరవిస్తూ ముందుకు సాగుతూ ఈ వత్సర కాలంలో ఎన్నో మంచి పనులకు సారధ్యం వహించి పాలుపంచుకునే భాగ్యం కలిగింది. చిట్టి అడుగులతో ప్రారంభమయినా...చిత్తశుద్ధితో చేసిన ఎన్నో పనులు TAM ని మేరీలాండ్ తెలుగు ప్రజల హ్రుదయంలో నిలిపాయి. ఈ యేడాది కాలంగా నాకు పూర్తిగా సహకారం అందించిన టాం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లకు, కార్యవర్గ సభ్యులకు, జీవిత కాల సభ్యులకు, ఎల్ల వేళలా వెన్నంటి నిలిచిన స్పాన్సర్లకు, ముందుండి నడిపించిన గౌరవనీయులైన సలహా మండలికి, ఇతర మిత్రులకు పేరు పేరునా నా నమస్సులు. వీరే మా TAM కి బలం మరియు బలగం !!

కొత్తగా బాధ్యతలు స్వీకరిస్తున్న మా మిత్రుడు, స్నేహశీలి సుబ్బు శిస్థ నాయకత్వంలో TAM మరింత వేగంగా ముందుకు దూసుకెళ్ళాలని ఆశిస్తూ.. నా పూర్తి సహకారం ఇందుకు ఉంటుందని హామీ ఇస్తున్నాను. ఈ యేడాది కాలంలో TAM ద్వారా నిర్వహించిన మంచి పనులు కొన్ని కింద ఉదహరిస్తున్నాను:

1) ఇస్కాన్ టెంపుల్ వారి సహకారంతో పిల్లల కొరకు **వేద పాఠశాల** నిర్వహణ

2) పిల్ల పాపలతో "**మీ చేతులతో మీ గణేషుడు**" కార్యక్రమం

3) తెలుగు వెలుగులు రాజేస్తూ, స్థానిక తెలుగు రచయితలను ప్రోత్సహిస్తూ త్రైమాసికంగా వెలువడే "**TAM పత్రిక**" స్థాపన

4) తానా వారి అనుబంధంతో పేద విద్యార్ధులకు స్కూలుకు సంబంధించిన వస్తువుల సహాయం



5) అమిరినేని ఫౌండేషన్ వారి సహకారంతో భారతదేశంలోని తెలుగు ప్రాంతాల్లో ఉచిత కేన్సర్ చెకప్

6) **దసరా దీపావళి** సంబరాలు

7) చెన్నై తుఫాను బాధితులకు సుబంధ సంస్థతో కలిసి సహాయ కార్యక్రమాలు

8) భారీ వర్షాల వల్ల నష్టపోయిన నెల్లూరు వాసులకు నిత్యావసర వస్తువులతో చేయూత

9) తానా సంస్థ సహకారంతో "**బోన్ మారో డ్రైవ్**" నిర్వహణ

10) **సంక్రాంతి** సంబరాలు

11) IONHOCO సౌజన్యంతో **హోలీ** వేడుకల నిర్వహణ

12) **థమన్** సంగీత విభావరి

13) యువతీ యువకులకు బాడ్మింటన్ పోటీలు

14) చిన్నారులకు వేసవి పాఠశాల

TAM తొలి ప్రెసిడెంట్ శ్రీనివాస్ కూకట్ల గారి ఆధ్వర్యంలో, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సహకారంతో, కోర్ కమిటీ నిరంతర శ్రమతో ఆకాశమే హద్దుగా.. సేవే ధ్యేయంగా సాగిపోతున్న TAM సంస్థ, మీ అందరి ఆదరాభిమానలు ఇలానే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుంది. ఈ విజయాలన్నింటిలోనూ 500 మంది జీవితకాల TAM సభ్యులందరి సహాయ సహకారాలు, వెన్నంటి నిలిచే స్పాన్సర్ల సహకారం మరువలేనివి.

ఇట్లు,

TAM కుటుంబం.

**Soma Barman**, Realtor
9251 Baltimore National Pike, Suite D
Ellicott City, MD 21042
Phone: 410-465-6900
Fax: 410-465-6922



THE BOB LUCIDO TEAM
of Keller Williams Integrity
INTEGRITY. KNOWLEDGE. RESULTS.

R2C Solutions Inc.

- ✓ IT Consulting
- ✓ UNIX Administration
- ✓ IT Training
- ✓ Big Data Processing

**R2C Solutions, Inc.**
5010 Bending Sky Way, Ellicott City, MD 21043
Phone: 510-205-7976 | Fax: 443-200-1571
info@r2cinc.com

**Job Guaranteed QA Training**

BvENJ Technologies

- ✓ $500 Only
- ✓ Job Guaranteed
- ✓ QA Training Manual
- ✓ Automation (QTP)
- ✓ Selenium
- ✓ Mobile Testing

**BvenJ Technologies**
Class Room Training in Owings Mills and Ellicott City
Phone: (703) 786-6886
http://www.bvenjtechnologies.com

Chutney
Fine Indian Cuisine

**Chutney Indian Restaurant**
9400 Snowden River Pkwy, Columbia, MD 21045
Ph: 410-381-3600 | Fax: 410-381-1709
http://chutneymd.com

NRI DesiCharms

**DESI CHARMS NRI**
Classifieds and Vendor promotional website
**Phone:** 571-888-1800
**Email:** info@nridesicharms.com
https://www.nridesicharms.com

iiT WORKFORCE
innovative Live Projects | Staffing | Developing

**IIT WorkForce**
5450 McGinnis Village PL #203, Alpharetta, GA 30005
Email: work@iitworkforce.com
Call: +1-408-715-7889
www.iiTworkforce.com

# NRI మొగుడు చుప్పనాతి (title as printed: NRI చుప్పనాతి మొగుడు)

(గమనిక: ఇందులో ఎవ్వరినీ నొప్పించే ఉద్దేశం లేదు...కేవలం హాస్యం కోసమే)

నా చిన్నప్పుడు మా అమ్మ కోడికూయక ముందే లేచి అందరికి కావలసిన పనులు చేసి పెట్టేది. మా ఆవిడ మాత్రం నాతో పాటే లేస్తానంటుంది..

అవును...పిల్లల్ని ఆడించడానికి తాత, నానమ్మ, ఇంటి పనుల్లో సాయం చెయ్యడానికి పని మనుషులు ఇక్కడ ఉండరు కదా...? ఆ మాత్రం ఉంటది మరి !

నా చిన్నప్పుడు మా అమ్మ రోజుకొక వెరైటీ టిఫిన్ చేసి పెట్టేది. మా ఆవిడ పద్దాకల చేసే ఇడ్లీ..ఉప్మా తినలేక ఛస్తున్నా..

మరి నువ్వు ఎప్పుడన్నా పొరపాటున ఒక్క రోజన్నా ఇడ్లీ చెయ్యడానికి ట్రై చేసావా? సోది ఆపి పెట్టింది తిను..

ఎప్పుడన్నా ఒక్క సారి మందు పార్టీ కి వెళ్ళినా...ఒక సిగరెట్టు తాగినా...ఒకటే గోల..

నీ చెత్త అలవాట్లతో ఆరోగ్యం పాడయితే...పనులన్ని మానుకుని ఎవడు సేవ చేస్తాడు? అర్థం చేసుకోవూ..

ఈ పిల్లలతో హోం వర్కు చేయించలేక ఛస్తున్నా...మా నాన్న మాతో ఏనాడూ ఇలా చేయించి ఎరుగడు....అంతా అమ్మే చూసుకునేది

అలా మన నాన్నలందరూ స్త్రీ జాతిని విరివిగా వాడేసారు కాబట్టే...ఈ రోజు...రివర్స్ గేర్ అయ్యింది....దీనికే బాధ పడితే ముందు ముందు ఇంకెలా బతుకుతావు? In Front Crocodile Festival .. కదా

ఏదన్నా పార్టీకి వెళ్ళాలంటే చాలు... గంటలు గంటలు కావాలి రెడీ అవ్వడానికి...మా అమ్మ పది నిముషాల్లో రెడీ అయ్యేది

మరి ఆ రోజుల్లో ఇన్ని రకాల కాస్మెటిక్స్ లేవు కదా...మహా అయితే పాండ్స్ పౌడరు..కుంకుమ..అయినా మీ ఆవిడ అందంగా కనపడితేనే కదా నీకు గొప్ప? నిజం చెప్పు?

అన్నీ నా సంపాదన తోనే తేవాలి ...తన ఆస్తి మాత్రం భద్రంగా దాచుకోవాలంట...

అవును మరి...దాచుకొని తనే తినేస్తుంది పాపం...ఎన్ని దాచినా...పిల్లల కోసమే కదా? నువ్వు దాచినా...దానికోసమే కదా...నువ్వు ..నీ సోది ఏడుపు

నా చిన్నప్పుడు మా అమ్మ....

సర్లే ఇంక ఆపు...నువ్వు ఇంకా చిన్నప్పటి పిల్లాడిలాగే ఆలోచిస్తున్నావు...కొద్దిగా ఎదగమనే మేము కూడా చెప్పేది..

-రాజశేఖర్ చెరుకూరి

కథ

# అమెరికా ప్రవేశం



- అంతర్వాహిని

ఇండియా నుంచి అమెరికాకు మొదటిసారి ఫ్లైటెక్కాను. ఫ్లైట్‌లో అదే పనిగా తిని పడుకున్నాను. టిక్కెట్ ఖరీదు ఎక్కువ కదా, ఫుడ్డైనా సేల్ చెయ్యాలి మరి!

భుక్తాయాసంతో ఫ్లైట్ దిగేసరికి కిరణ్ నా కోసం వెయిట్ చేస్తున్నాడు. కిరణ్‌ది BMW కారు. అబ్బ, నా అదృష్టం, జీవితంలో మొదటిసారి BMW కారెక్కి అమెరికాలో తిరుగుతున్నా! వీధులెంత విశాలంగా, నున్నగా, నీట్‌గా ఉన్నాయో! అసలు శబ్దాలే లేవు. ఇంటికి వచ్చేసాము. టివీ చప్పుళ్ళూ, పిల్లల ఏడ్పులూ, కుక్క అరుపులూ, ఏమీ లేవు. అమెరికా ఎలాగబ్బా ఇంత నిశబ్దంగా ఉంది? మనకేమో హైదరాబాద్‌లోని గోల అలవాటు. ఇక్కడ ఇంత ప్రశాంతతను తట్టుకోవాలంటే కొంచెం కష్టమే!

మా ఇల్లు బాగుంది. కిరణ్ కావలసినవన్నీ కొని తీసుకొచ్చి ఇంట్లో ఎక్కడంటే అక్కడే పడేసుంచాడు. ఇక అవన్నీ సర్దుకోవడం నా వంతు! వంటగది చిన్నగా ఉంది గానీ, ఫర్లేదులే, అమెరికా గదా, ఎడ్జస్టవుదాం! బాత్రూం ఎలా ఉందో ఏమో, నేనసలే బాత్రూంలోనే ఎక్కువ సేపుంటాను! అబ్బ, బాత్రూం బెడ్రూంలా ఉంది గురూ! ఎంతైనా అమెరికా అమెరికానే! అదేంటీ, మగ్గూ, బకెట్టూ ఏమీ ఉన్నట్టులేవు!

"బాత్రూంలో మగ్గేది?" అడిగాన్నేను.

"మగ్ దేనికి నీకు?" చిరాగ్గా అడిగాడు. ఇదేమిటి, ఇదేమడగడం, మగ్గు కూడా ఉండదా, బాత్రూంలో?

"వ్వాట్?", అరిచాడు, "ఇక్కడ కడుక్కోడాలూ, తోముకోడాలూ లేవు. Paper Towel తో తుడుచుకోవడమే."

హారి దేవుడా! ఇంక ఈ కంపుతోనే బ్రతకాలి, ఛ!

కథ

బాత్‌టబ్ చూసేసరికి నాకు మళ్ళీ హుషారొచ్చింది! వేణ్ణీళ్ళలో హాయిగా ఎంత సేపైనా స్నానం చెయ్యొచ్చు. తనివితీరా స్నానం చేసి బయటకొచ్చి తయారవుతున్నాను.

"కవితా!" ... నా చెవుల్లో resound వచ్చింది. "బాత్రూం నిండా నీళ్ళు!" అంటున్నాడు కిరణ్

బాత్రూంలో నీళ్ళు గాక ఇంకేముంటాయి?

"అదంతా ఇండియాలో! ఇక్కడ బాత్రూంలో నీటిబొట్టు కూడా ఉండకూడదు. Bacteria develop అవుతుంది!"

ఇంతకీ ఇన్ని నీళ్ళు నేలమీదకెలా వచ్చాయబ్బా!

"Curtain బాత్‌టబ్ లోపల వేసి స్నానం చెయ్యాలి. నువ్వు బయటకు వేసి చేసావు!"

అబ్బా! తలకాయ పట్టుకున్నా! ఇక తప్పదు కదా! మొత్తం నీళ్ళు ఎత్తి తుడిచేసరికి నడుం పట్టేసింది.

ఇక, కిరణ్‌కి మొదటిసారి వేడి వేడిగా వండి వడ్డించాలి. కూరలు వండి, చపాతీలు చెయ్యడం మొదలు పెట్టాను. "కీవ్ కీవ్ కీవ్" సడన్‌గా శబ్దం మొదలైంది... ఆగదేం!

"Exhaust fan ఆన్ చెయ్యి" కిరణ్ అరిచాడు. టవల్ చేత్తో పట్టుకుని సీలింగ్ వైపు ఎగరడం మొదలెట్టాడు.

"ఏమైంది?"

"Fire Alarm మోగుతోంది."

"మనింటికి నిప్పంటుకుందా?!" ప్రాణం పోయింది నాకు.

"నీ మొహం! నీ చపాతి పొగకు ఇది మోగడం మొదలెట్టింది!"

అయ్యో రామా... చపాతి చెయ్యాలంటే ఇన్ని సమస్యలా! కిరణ్ కష్టపడి ఎలాగైతేనే దాన్ని ఆపాడు.

"ఇది ఇలా మోగుతూనే ఉందంటే Cops Fire Truck వేసుకుని వచ్చేస్తారు."

వస్తే వచ్చారులే. కాఫీ ఇచ్చి పంపిస్తాం, అంతే కదా!

నేను వండినవన్నీ కిరణ్ ఆవురావురుమంటూ తిన్నాడు. పాపం! అమెరికాలో బ్యాచ్‌లర్‌గా వుండి మొహం వాచిపోయున్నాడు! కడుపు నిండా తిని ఆనందంగా నన్ను బయటకి "వాక్"కి తీసుకెళ్ళాడు. మేం నడుస్తుంటే దారిలో ఒకావిడ నన్ను చూసి కలుపుగోలుగా నవ్వింది. నేను కూడా నవ్వాను. కానీ ఆవిడెవరో నాకు తెలీదు. నేను తెలుసేమో ఆవిడకి? ఛాన్స్ లేదు, ఆవిడ ఇక్కడావిడ కదా! ఇంతలోనే ఇంకోకావిడ నన్ను చూసి నవ్వింది. ఈసారి ఈవిణ్ణి దగ్గరకు వెళ్ళి అడుగుదామనుకున్నా, "నేను మీకు ముందే తెలుసా?" అని. కిరణ్ పోనివ్వలేదు. అమెరికాలో ఎవరు ఎవర్ని చూసినా పలకరింపుగా నవ్వడం ఆనవాయితీ అని చెప్పాడు. ఇంకా నయం! ఇండియాలో కూడా ఇలాగే ఎవడిని పడితే వాడిని చూసి నవ్వానంటే, అమ్మో గొడవలైపోతాయ్! ఈ అలవాటు ఇక్కడ వరకే ఉంచుకోవాలి!

ఆరోజు సాయంత్రం కిరణ్ IHOP రెస్టారెంట్ కి తీసుకెళ్ళాడు. అక్కడ Pancakes తింటే syrup ఫ్రీ అట. ఇదేదో బానే ఉంది, తియ్యగా! కిరణ్ ఫ్రెండ్స్ కూడా వచ్చారు అక్కడికి. వాళ్ళు తెలుగు సగం, ఇంగ్లీషు సగం మాట్లాడుతున్నారు. నేను కూడా మధ్య మధ్యలో ఇంగ్లీషు మాట్లాడ్డానికి try చేసా కానీ కుదర్లేదు. మనం మనలాగా ఉండడమే బెటర్. అలవాటు లేని పనులు మనకెందుకు? కానీ వాళ్ళంతా "కూల్" అనే పదం అదే పనిగా వాడుతున్నారు. ఎందుకు వీళ్ళు "కూల్ కూల్" అంటున్నారు? ACలో చల్లగానే ఉంది కదా, వీళ్ళకి కూలింగ్ సరిపోలేదా?

"కూల్" అంటే "చాలా బావుంది" అని అర్ధం అని చెప్పాడు కిరణ్. ఓ.. అయితే ఇక నుంచి మనం కూడా ఈ పదం విరివిగా వాడుతూ ఉండాలి, కూల్!

ఆ విధంగా నేను కూల్ కూల్ గా అమెరికాకు అలవాటు పడేసరికి, కిరణ్‌కి ఉన్న నాలుగు వెంట్రుకలూ ఊడిపోయాయ్!

SS EVENT DECORS

Connect with us at sseventdecors@gmail.com


or 859-333-8828/925-286-2672

for your event decoration needs.



TRISTAR REALTY, INC.

Everything we touch turns SOLD!



Johnson Kadamkulathil, MD Realtor®

Office: 301-434-4065 | Cell: 202-445-7379

Fax #301-434-4074 | Email: johnson8436@gmail.com

www.go2tristar.com



ISKCON of BALTIMORE

NEW KULINA GRAM DHAM

200 BLOOMSBURY AVE. CATONSVILLE, MD 21228

ISKCON BALTIMORE



ISKCON of BALTIMORE

NEW KULINA GRAM DHAM

200 BLOOMSBURY AVE. CATONSVILLE, MD 21228

ISKCON BALTIMORE



PerigonSoft

- ✓ IT Staffing
- ✓ Software Development
- ✓ Application Maintenance
- ✓ QA Testing
- ✓ Software Re-Engineering
- ✓ IT Training

PerigonSoft

10440 Little Patuxent Parkway, Suite 500, Columbia, MD 21044, USA

Phone: 410-864-8488 | Fax: 866-708-1242

Email: info@perigonsoft.com



BEST BRAINS

ABACUS ❖ MATH ❖ ENGLISH ❖ GK

Abacus | Maths | English | G.K

AS LOW AS $79 per month

ROCKVILLE 301-744-0000

ELLICOTT CITY 410-698-1700

GERMANTOWN 301-540-3330

OWINGS MILLS 410-324-3000

https://www.bestbrains.com

కథ

# ఎన్నాళ్ళో.. వేచిన ఉదయం

-రాజశేఖర్ చెరుకూరి

రంగడు అర్ధరాత్రి పూట ఇంటికి వచ్చి తలుపు దబదబా బాదుతున్నాడు. రంగడి భార్య మైసమ్మ హడావిడిగా వచ్చి తలుపు తీసింది. "ఎంత సేపు కొట్టాలే తలుపు? యదవ మొహమా..." అని తిట్టాడు. మైసమ్మ ముఖంలో యే భావమూ లేదు. ఎన్నో యేళ్ళుగా నడుస్తున్న తంతే ఇది. రోజూ తప్ప తాగి రావడం...గొడవ చెయ్యడం ! లోపలికి రావడంతోటే నవారు మంచం మీద పడి మైకం లో మైసమ్మని యేదో తిడుతూనే పడుకున్నాడు. అదొక చిన్న రెండు గదుల పెంకుటిల్లు. ఒక గదిలో రంగడి తండ్రి సాంబయ్య, తొమ్మిదేళ్ళ కొడుకు బుజ్జి పడుకున్నారు. ఇంకొక గదిలో రంగడు, మైసమ్మ ఉంటారు. పాత్రలు సర్దేసి, లైట్ ఆర్పేసి కింద చాప మీద ఆలోచిస్తూ పడుకుంది మైసమ్మ. ఎప్పుడూ ఒకటే ఆలోచన..."ఈ జీవితం మారే రోజు ఎప్పుడు వస్తుందా" అని.

కాసేపటికి ఏదో అలికిడి అయినట్లు ఉంటే లేచింది మైసమ్మ. చీకట్లో ఏదో ఆకారం లీలగా కనిపిస్తుంది..పక్కన మంచం మీద భర్త పడుకునే ఉన్నాడు. "ఎవరు?" అని కొంచెం గట్టిగా అరిచింది. వెంటనే లైట్ వెలిగింది. ఎవరో దొంగ లాగా ఉన్నాడు.. ముఖానికి నల్లటి గుడ్డ కట్టుకుని ఉన్నాడు. అరిస్తే పొడిచేస్తా అని పడుకున్న రంగడి గుండెలకి కత్తి ఆనించాడు. మైసమ్మ దెబ్బకి భయపడి వణికిపోయింది. రంగడు ఇంకా నిద్రపోతుండటం చూసి కాలితో ఒక్క తన్ను తన్నాడు దొంగ. ఆ దెబ్బకి రంగడికి మంచం పై నుండి కింద పడి నిద్ర మత్తు కొంచెం వదిలింది. "అమ్మో భూకంపం వచ్చింది" అని భయపడుతూ లేచి నిలబడ్డాడు రంగడు. ఎదురుగా ఉన్న నల్లటి ఆకారాన్ని, చేతిలో ఉన్న కత్తి ని చూసి అరవబోయిన రంగడితో "అరిచావంటే చంపేస్తా..నోరుముయ్యి" అని మెడ మీద కత్తి పెట్టి చిన్నగా గద్దించాడు దొంగ. ఆ దెబ్బకి నోరుమూసిన రంగడితో.."నాకు టైం లేదు. అర్జెంట్ గా ఇంట్లో ఉన్న డబ్బూ, బంగారం..అంతా తీసుకురండి" అని గట్టిగా చెప్పాడు దొంగ.

ఇంతలో లోపల నుంచి అలికిడి అవుతుంది. లోపల గది లోంచి సాంబయ్య, బుజ్జి తలుపు తీసుకుని వచ్చారు. అక్కడ నల్లటి ముసుగులో ఉన్న దొంగను చూసి బుజ్జి భయపడతాడు. "ఏయ్ మీరిద్దరూ ఇక్కడకి వచ్చి నిలబడండి" అని సాంబయ్యని, బుజ్జిని చిన్నగా హూంకరించాడు దొంగ. వారు కూడా భయపడుతూ వచ్చి మైసమ్మ పక్కన నిలబడ్డారు. "ఎవరన్నా అరిచినా...శబ్దం చేసినా...ఎక్కడ పొడుస్తానో నాకే తెలియదు" అని భయపెట్టడానికి ప్రయత్నిస్తున్నాడు దొంగ.

అందరూ బిగుసుకుని ఉండటం చూసి మళ్ళీ రంగడి మెడ మీద కత్తి పెట్టి "చెప్పింది అర్ధం కాలేదా" అని అరిచాడు దొంగ. తాగిన మత్తు ఇంకా దిగక తంటాలు పడుతున్న రంగడు "నా దెగ్గర ఏమీ లేదు బాబు...నన్ను నమ్ము" అని తడబడుతూ మాట్లాడుతున్నాడు. దానితో కోపం వచ్చిన దొంగ కత్తి ఇంకొంచెం గట్టిగా ఆనించాడు. ఆ దెబ్బకి అరవబోయిన రంగడికి దొంగ చెప్పింది గుర్తు వచ్చి నోరు మూసుకుని బాధతో విలవిలలాడ సాగాడు. అది చూసిన మైసమ్మ.. "బాబూ...నా దగ్గర పసుపు తాడే తప్ప...బంగారం లేదు బాబు..ఆ పోపుల డబ్బాలో రెండు వేలు ఉన్నాయి. అవి తీసుకుని ఆయన్ని వదిలెయ్యండి బాబు.." అంది. అది విన్న రంగడు "ఒసేయ్...అంత డబ్బు నీకు ఎక్కడిదే...నేను పొద్దున్న అడిగితే లేవన్నావు...తప్పుడు మొహమా..." అని తిట్టాడు. దానికి మైసమ్మ "లేదయ్యా...అవి నేను అందరి ఇళ్ళల్లో పాచి పని చేసి...చాలా రోజుల నుండి దాచుకున్న డబ్బులయ్యా..నువ్వు ఇంట్లో ఏమీ ఇవ్వకుండా తాగేసి వస్తే .. ఇంట్లో అందరికీ ముద్ద ఎలా దిగుతుంది అనుకుంటున్నావు? " అంది. ఏమి మాట్లాడాలో అర్ధం కాక నోరు మూసుకున్నాడు రంగడు.

దొంగ అందరినీ ఒక కంట గమనిస్తూ పోపుల డబ్బాలో ఉన్న డబ్బు జేబులో దోపుకుని మైసమ్మ దగ్గరికి వచ్చాడు. మైసమ్మ వీపు మీద కత్తి ఆనించి..."ఇంకా ఎక్కడెక్కడ దాచావో తియ్యి డబ్బు" అని అరిచాడు. అది చూసి భయపడిన బుజ్జి "అమ్మ ని ఏమీ చెయ్యొద్దండి...లోపల పుస్తకాల కింద ఒక ఏడు వందలు దాకా డబ్బులు ఉన్నాయి  తీసుకోండి" అన్నాడు. వెళ్ళి తొందరగా తీసుకురా అని కళ్ళతోనే సైగ చేసాడు దొంగ. లోపలి నుంచి డబ్బు తీసుకుని వచ్చి ఇచ్చాడు బుజ్జి. అంత డబ్బు నీకు ఎక్కడిదిరా? అని అడిగింది మైసమ్మ కొడుకుని. "అమ్మా..ఆదివారం స్కూలు కి సెలవు కదా...నువ్వు పనికి వెళ్ళగానే నేను సెంటర్లో ఉన్న టీ కొట్టులో నాలుగు నెలలుగా పని చేస్తున్నాను. పోయిన సంవత్సరం లాగా నాన్న ఫీజు కట్టకపోతే పనికొస్తుంది అని నీకు కూడా చెప్పలేదు అమ్మా" అని అమాయకంగా అన్నాడు. మైసమ్మకి ఏమనాలో పాలుపోక రంగడి వైపు చూసింది. రంగడు తల దించుకుని నేల వైపు చూసాడు.

బుజ్జి ఇచ్చిన డబ్బులు కూడా తీసుకుని ఈసారి బుజ్జిని బెదిరించాడు దొంగ. "మర్యాదగా ఇంకా ఎక్కడెక్కడ డబ్బు  దాచావో చెప్పు" అని గొంతు గట్టిగా పట్టుకున్నాడు. ఆదెబ్బకి ఊపిరాడక దగ్గాడు బుజ్జి. అది చూసి చలించిన మైసమ్మ "అయ్యా...చిన్న పిల్లోడిని దయచేసి ఏమీ చెయ్యొద్దు...మా దగ్గర ఇంత కన్నా ఏమీలేదు..కావాలంటే రేపు రా...ఎక్కడో అక్కడ అప్పు చేసి నీకు ముట్టజెపుతాం.." అని దీనంగా వేడుకుంది. అయినా కనికరం చూపని దొంగ చివరి అస్త్రంగా బుజ్జి మీద కత్తి పైకి ఎత్తాడు. అది చూసి సాంబయ్య దొంగ కాళ్ళ మీద పడి "బాబూ...నా మంచం కింద ఒక 100 రూపాయలు ఉంది

తీసుకొస్తాను.." అన్నాడు. ఎందుకాలశ్యం?..తొందరగా తీసుకురా..అన్నట్లు చూశాడు దొంగ. లోపలి నుండి కొంత డబ్బు, చిల్లర తెచ్చి దొంగ కి ఇచ్చాడు సాంబయ్య. అది చూసిన రంగడు "నీకెక్కడివి నాన్నాడబ్బులు? నేను చూడకుండా నా జేబులో నుంచి ఏమన్నా తీసావా " అని అడిగాడు. దానికి సాంబయ్య "లేదు రా..నా కడుపులో పుండు పడిందని పక్క వీధిలో ఆర్.ఎం.పీ డాక్టర్ చెప్పాడు. ఒకటే నొప్పి...ఎవరికీ చెప్పుకోలేను...కోడలిని అడుగుదాము అంటే...తనే కష్టపడి అందరికీ ఇంత తిండి పెడుతుంది...అందుకే ఇంక గత్యంతరం లేక..." అని చిన్నగా ఆగి..."మందుల కోసం రైల్వే స్టేషన్లో బిచ్చమెత్తుకుంటున్నాను రా" అని ముఖానికి చేతులు అడ్డం పెట్టుకుని ఏడవ సాగాడు. అది విన్న రంగడికి మతిపోయింది. ఒక్కసారిగా మత్తు వదిలిపోయింది...మైసమ్మ, బుజ్జి ఇద్దరూ సాంబయ్య వైపు బాధగా చూసారు.

ఇంతలో బయటి నుంచి ఏవో అరుపులు వినిపించాయి. అది చూసి దొంగ ఒక్క అంగలో తలుపు తోసుకుని ఉడాయించాడు. రంగడు మెల్లగా బయటకి వచ్చి చూశాడు. పక్కింటి మల్లేశం, శంకరయ్య..ఇంకా చాలా మంది గుమిగూడి ఉన్నారు. వాళ్ళ ఇళ్ళల్లో దొంగలు పడి ఏవేవో వస్తువులు పోయాయని ..ఇప్పుడే పోలీసులకి ఫోన్ చేసామనీ చెప్పుకుంటున్నారు. రంగడి వెనకే వచ్చిన మైసమ్మ కూడా ఏదో చెప్పబోయింది. అంతలో రంగడు ఆమెని వారించి ఇంట్లోకి తీసుకెళ్ళి తలుపులేశాడు. "అదేంటండీ...మన ఇంట్లో కూడా దొంగలు పడ్డారు అని పోలీసులకి చెప్పాలి కదా..." అంది. రంగడు భోరున విలపిస్తూ...సాంబయ్య కాళ్ళ మీద పడ్డాడు. "నన్ను క్షమించు నాన్నా...చిన్నప్పుడు..మనకి ఉన్న దాన్లోనే ఎంతో మంచిగా చూసుకున్నావు...చివరికి నేను నిన్ను ఈ స్థితి కి దిగజార్చాను.. నన్ను ఆ దేవుడు కూడా క్షమించడు..." అని భోరున విలపించాడు. సాంబయ్య కొడుకుని పైకి లేపి కన్నీళ్ళు తుడిచాడు. రంగడు మైసమ్మ భుజం మీద చేయి వేసి .. బుజ్జి ని దగ్గరకి హత్తుకుని ఇలా అన్నాడు.."మన ఇంటికి వచ్చింది దొంగ కాదు మైసమ్మ..ఈ ఇంటి దొంగ ని పట్టుకోవడానికి వచ్చిన దేవుడు. ఇన్నాళ్ళుగా అందరికీ బాధ్యతగా నేను సమకూర్చాల్సినవి ఇవ్వకుండా అన్నీ నా తాగుడికే వాడుకున్న నిజమైన దొంగని నేనే. వీలయితే నన్ను క్షమించండి. ఇంక ఎప్పుడూ ఇలా జరగకుండా మిమ్మల్ని ప్రేమగా చూసుకుంటాను...అని మాట ఇస్తున్నాను" అన్నాడు.

ఎన్నో రాత్రులు బాధతో నిద్ర కోల్పోయిన ఆ కుటుంబం ఆ రాత్రి కూడా సరిగా నిద్ర పోలేదు.. కానీ ఈసారి బాధతో కాదు. ఆనందం నిండిన మనసులతో.. ఇది కల కాకూడదన్న కోరికతో..

# TAM వేసవి ఆటవిడుపు

తేదీ: సెప్టెంబర్ 10, 2016. స్థలం: సెంటెన్నియల్ పార్క్. ఉష్ణోగ్రత: 100 ఫారెన్ హీట్ కి కొంచెం అటూ..ఇటూ..

అది వేసవిలోకెల్లా వెచ్చటి రోజు....మరొక చోట అయితే కడుపులో చల్ల కదలకుండా ఇంట్లో కూర్చునే వారు. కానీ TAM సభ్యులకు, TAM మిత్రులకు అదేమీ పెద్ద సమస్యగా కనిపించలేదు. మేరీలాండ్ లోని తెలుగు మిత్రులందరినీ ఆహ్వానించిన ఈ కార్యక్రమంలో పచ్చని స్నేహానికి వెచ్చని గాలులు అడ్డంకి కాదంటూ TAM "సమ్మర్ పిక్నిక్" ఆద్యంతం ఎంతో ఉల్లాసంగా గడిచింది. పురుషులకు వాలీబాల్ మరియు మహిళలకు హాండ్ బాల్, టెన్నికాయిట్ పోటీలు నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం "పారడైజ్ ఇండియన్ కుజీన్" వారి సౌజన్యంతో కమ్మటి భోజనం అందరినీ అలరించింది. కార్యక్రమం ఆద్యంతం చల్లని నీటిని, పానీయాలను అందుబాటులో ఉంచి TAM సభ్యులు అందరి మన్ననలను పొందారు. ఈ కార్యక్రమానికి మరో ప్రధాన ఆకర్షణ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఎన్నికలు. అత్యంత స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఎన్నికల్లో గణపతినేడి జగదీష్, దొంగ సుమ, కోమకుల రామ కృష్ణ మరియు వెంకట్ నరహరిసెట్టి విజయం సాధించారు. వీరు రెండు సంవత్సరాల పాటు 'బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ' పదవిలో TAM కు తమ సేవలందిస్తారు. కార్యక్రమం ఆసాంతం క్రీడల్లో, భోజన కార్యక్రమాల్లో, ఇతర కార్యక్రమాల్లో ఎంతో సాయం చేసిన TAM సభ్యులు, ఇతర మిత్రులందరికీ TAM ప్రెసిడెంట్ కూకట్ల శ్రీనివాస్ మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. చివరగా ఆటల్లో విజేతలకు బహుమతి ప్రధానం జరుగగా...చిన్నరులందరూ జణగణమన పాడి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.




నూతనంగా ఎన్నికైన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్

## ఆటల్లో విజయం సాధించిన జట్లు:

**మహిళలు:**

త్రో బాల్ మొదటి బహుమతి: మేరీలాండ్ మంచ్కిన్స్

త్రో బాల్ రెండో బహుమతి: లైట్నింగ్ స్ట్రైకర్స్

టెన్నికాయిట్ మొదటి బహుమతి: విజయ, ఉమ

టెన్నికాయిట్ రెండో బహుమతి: వాసవి, జయశ్రీ

అత్యంత విలువైన క్రీడాకారిణులు: కళ్యాణి, ఉదయ

**పురుషులు:**

వాలీబాల్ మొదటి బహుమతి: బాల్టిమోర్ కోబ్రాస్

వాలీబాల్ రెండో బహుమతి: కాప్సిటీ లెజెండ్స్

అత్యంత విలువైన క్రీడాకారుడు: బెన్సన్ మార్టిన్ (స్పాన్సర్స్: శ్రీనాధ్ కాండ్రు, ఫణి జాలువంచ, సుధీర్ చంద్రగిరి)




TAM


TAM









# మా ఇంటి గణేషుడు మా చేతి గణేషుడు

విలాస మూర్తి, నిత్య సంతోష స్ఫూర్తి అయిన బొజ్జ గణపయ్య అంటే చిన్నారులకు ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కొట్టు నుండి కొనుక్కొచ్చే గణపయ్య కంటే తమ చిట్టి చిట్టి చేతులతో చేసుకునే గణపయ్య మన ఇంట కొలువుదీరితే వచ్చే ఆనందం అనంతం, అనిర్వచనీయం. దేవుడి రూపాన్ని తమ చేతులతో రూపకల్పన చేశామన్న సంతృప్తి పిల్లల మనసులో కలుగజేసే సదుద్దేశంతో TAM వారు తలపెట్టిన "బిల్డ్ యువర్ ఓన్ గణేషా" కార్యక్రమానికి పెద్ద ఎత్తున పిల్లలు పాల్గొనగా..వారి తల్లిదండ్రుల సాయంతో చిన్నారులు ఎంతో ఉత్సాహంగా తమ స్నేహ గణేషుని మూర్తిని తయారు చేసుకుని తమ ఇంటికి ఆనందంగా తీసుకెళ్ళారు. సెప్టెంబర్ 3, 2016 న ఆద్యంతం ఎంతో ఉత్సాహంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఎల్లికాట్ సిటీలోని "యువ డాన్స్ అకాడెమీ" మరియు గైతర్స్ బర్గ్ లోని బ్రైటన్ విలేజిలు వేదిక అయ్యాయి. రెండు చోట్లా ఏక కాలంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు TAM మహిళా సభ్యులు ముందుండి సాయమందించారు. రెండు చోట్లా కలిపి దాదాపు 500 మంది పాల్గొన్న ఈ కార్యక్రమం అందరికీ సంతోషాన్ని కలిగిస్తూ విజయవంతమయ్యింది.






TAM




435

# Our Proud Sponsors

**RELIS LLC**
INFORMATION MANAGEMENT

- ✓ IT Staffing
- ✓ Software Development
- ✓ Application Maintenance
- ✓ QA Testing
- ✓ Software Re-Engineering
- ✓ IT Training

**RELIS LLC Information Management**
301 Maple Ave West, Suite 220, Vienna, VA 22180
Phone: 703-635-7779 | Fax: 240-482-8345
Email: contact@relis-llc.com

**K C Accounting & Tax Services**
Madhavilatha Chintalapati, CPA

9372 Paragon Way, Owings Mills MD 21117

Ph. (410) 988-7408 | Fax. (410) 558-6393

KC
ACCOUNTING & TAX SERVICES

ITIN - Certified Acceptance Agent

Authorized IRS e-file Provider

Paradigm infotech inc.
Empowering Imagination into Reality

**Paradigm Infotech, Inc.**
8830 Stanford Blvd, Suite 312,
Columbia, MD 21045.
**Phone:** 410-872-1008
**Fax**:410-872-9396
http://www.paradigminfotech.com

- ✓ Product Engineering
- ✓ Application Engineering
- ✓ Quality Assurance
- ✓ Rural Outsourcing
- ✓ Consulting



# ఓట్స్ ఉప్మా

- నూకల కొండల్

కావలసిన పదార్థాలు:

ఒక కప్పు ఓట్స్ (**ఒక కప్పు = 100 గ్రాములు**)

అర టీ స్పూన్ నూనె

1/4 కప్పు సన్నగా తరిగిన ఉల్లిపాయలు

1/4 కప్పు సన్నగా తరిగిన క్యారెట్స్

1/4 కప్పు సన్నగా తరిగిన ఫ్రెంచ్ బీన్స్

1/4 కప్పు గ్రీన్ పీస్ (మటర్)

8 రెబ్బలు కరివేపాకు

1 టీ స్పూన్ ఆవాలు (Mustard Seeds)

1 టీ స్పూన్ జీలకర్ర (Cumin Seeds)

1 టీ స్పూన్ సెనగ పప్పు (Chana Dal)

1 టీ స్పూన్ మినప పప్పు (Urad Dal)

10 జీడిపప్పు (Cashew) లేదా వేరుశెనగ పప్పు (Peanuts)

1/2 కప్పు తరిగిన అల్లం (Chopped Ginger)

1 లేదా 2 తరిగిన పచ్చి మిరపకాయలు (Green Chillies)

కొద్దిగా తరిగిన కొత్తిమీర (Coriandar)




1. ఒక 1/2 టీ స్పూన్ నూనె పాన్ లో వేసి వేడి చెయ్యండి. అందులో ఒక కప్పు ఓట్స్ వెయ్యండి

2. తక్కువ మంటలో ఓట్స్ ని వేయించండి. ఓట్స్ మాడిపోకుండా కలియ తిప్పుతూ ఉండండి. ఇలా ఒక 3-4 నిముషాలు వేయించండి. ఓట్స్ బాగా బ్రౌన్ రంగులోకి రానివ్వకండి.

3. ఇలా వేయించిన ఓట్స్ ని తీసి ఒక ప్లేట్లో పెట్టుకోండి.

4. ఇందాకటి పాన్ లోనే 1 లేదా 1.5 టీ స్పూన్ల నూనె వేసి వేడి చేయండి. అందులో ఒక టీ స్పూన్ ఆవాలు వేసి అవి చిటపటలాడే వరకూ వేయించండి.

5. అందులో ఒక టీ స్పూన్ జీలకర్ర, ఒక టీ స్పూన్ సెనగ పప్పు, ఒక టీ స్పూన్ మినప పప్పు (optional), ఒక 10 జీడి పప్పులు లేదా వేరు సెనగ పప్పు వెయ్యండి.

6. అలా సెనగ పప్పు బ్రౌన్ రంగులోకి వచ్చే వరకూ వేయించండి.

7. ఒక 1/4 కప్పు దోరగా వేయించిన ఉల్లిపాయలు కలపండి.

8. అలా ఉల్లిపాయలు బాగా వేగే వరకూ వేయించండి












9. తరువాత ఒక 1/2 టీ స్పూన్ తరిగిన అల్లం ముక్కలు, ముక్కలుగా చేసిన 1 లేదా 2 పచ్చి (లేదా ఎండు) మిర్చి, 8 రెబ్బలు కరివేపాకు వేసి ఒక 1/2 నిముషం వేయించండి.

10. ఇప్పుడు 1/4 కప్పు సన్నగా తరిగిన కారెట్లు, 1/4 కప్పు తరిగిన బీన్స్, 1/4 కప్పు గ్రీన్ పీస్ కలపండి

11. ఒక రెండు నిముషాల వరకు వేయించండి

12. ఒక 1.25 కప్పులు నీరు కలపండి

13. పాన్ మీద మూత పెట్టండి






14. మీడియం వేడి మీద ఉంచి కూరగాయలు బాగా ఉడికే వరకూ ఉంచండి. ఇది ఒక 8-10 నిముషాలు పడుతుంది.

15. ఇప్పుడు మొదట వేయించిన ఓట్స్ కలపండి

16. కొద్దిగా వేగనివ్వండి

17. కొద్దిగా సాల్ట్ కలపండి

18. బాగా తిప్పుతూ ఉండండి




19. మళ్ళీ మూత పెట్టేసి తక్కువ మంటలో ఉంచండి. అలా ఒక 7-8 నిముషాలు ఉడకనివ్వండి.

20. ఇదుగో మీ ఓట్స్ ఉప్మా తయార్ !! ఇప్పుడు ఇంకా కొంచెం పొడిగా అనిపిస్తే, కొంచెం నీరు చల్లి ఇంకొంచెం సేపు తిప్పండి.

21. ఇప్పుడు కొంచెం కొత్తిమీర చల్లి, ఒక చిన్న నిమ్మ బద్ద పిండి మీ ఇంట్లో వారికి, మీ ప్రియమైన వారికి ఆనందంగా వడ్డించండి.

**వచ్చే సారి మరో వంటకంతో మళ్ళీ కలుద్దాం...అంత వరకూ సెలవా మరి....మీ కొండల్..**

# స్నేహం



జ్యోతిర్మయి చెనిన్

స్నేహమంటే కలిసిన చేతులే కాదు
పెనవేసిన మనస్సులు
స్నేహమంటే తీర్చుకున్న ఆకలే కాదు
పంచుకున్న మెతుకులు !

స్నేహమంటే కలిసి ఎగిసిన నవ్వులే కాదు
తుడిచిన కన్నీటి బిందువులు
స్నేహమంటే ఆడిన ఆటలే కాదు
భుజం తట్టిన నమ్మకాలు !

స్నేహమంటే జోలపాటలే కాదు
తట్టిలేపిన మేల్కొలుపులు
స్నేహమంటే కలిసి చదివిన పాఠాలే కాదు
కలిసి ఎదిగిన సాయాలు !

స్నేహమంటే చరిచిన చప్పట్లే కాదు
తప్పులెన్నిక దర్పణాలు
స్నేహమంటే సాగిన దూరాలే కాదు
చెదరని జ్ఞాపకాలు !

స్నేహమంటే  నా సంతోషమే కాదు
భుజం భుజం కలిసిన మన సంతోషాలు
స్నేహమంటే మన చుట్టూ ఉన్న గుంపు కాదు
మనస్సు యొక్క ఉచ్ఛ్వాస నిశ్వాసాలు !

# చచ్చేంత గొప్పదా ఈ చావు ?

-రాజశేఖర్ చెరుకూరి

అందరికీ ఆరడుగుల గొయ్యి మాత్రము నిచ్చు "చావు" అసలు సిసలు కమ్యూనిస్టు

చావుకి అందరూ సమానము. లేవు దానికి పేద, ధనిక తారతమ్యము

చావన్నది లేనిదొక్క చావు మాత్రమే! దిగదుడుపు దాని ముందు ఎంత అందమయిన !

ఎవరినీ ద్వేషించక అందరినీ ప్రేమించును చావు...తుదకు తన అక్కున చేర్చుకొను.

కుల, మత, ప్రాంత, ద్వేషాలు లేనట్టిదీ చావు

పేదరికం, అసూయ, ఈర్ష్యా, ద్వేషమను ఆస్తులు బ్రతుకుకే కట్టబెట్టిన "పేద" చావు

మరి చావంత గొప్పదైన మన బతుకెంత గొప్పగా నుండవలె?

" పరుల చావిచ్చు పాఠము మన బ్రతుకు నేర్వవలె "

పుట్టిన ప్రతి వారు చావడం తథ్యంబు. చచ్చిన ప్రతి వారూ తిరిగి పుట్టుట ఎంత నిజము?

చచ్చినాక సాధించలేమింక... సాధించి చావవలెనెంచక్కా..

(కష్టాలకు కృంగిపోయి చావే మార్గమనుకొని ఆత్మహత్యల బాట పట్టే వారికి, జీవితంలో లక్ష్యం లేనటువంటి వారి కోసం..)

# Our Proud Sponsors

PACE COMPUTER SOLUTIONS

- ✓ Oracle Applications Consulting
- ✓ SOA/BPM/Integration
- ✓ Enterprise Portal
- ✓ Information Management
- ✓ PeopleSoft Upgrade
- ✓ Health IT

## PACE Computer Solutions, Inc

10500 Little Patuxent Pkwy, Suite # 310, Columbia, MD 21044
**Phone:** (443) 539-0290
**Fax :** (443) 539-0292
**Email:** info.us@pace-solutionsinc.com

SOFTRAMS

**SOFTRAMS, LLC**
www.softrams.com

- ➢ Portals
- ➢ Data Analytics
- ➢ Big Data Intake & Mining
- ➢ Analytics & App Development
- ➢ SOA & Systems Integration
- ➢ BPM

161 Fort Evans Road NE, Suite # 205, **Leesburg, VA** 20176
Phone : 571.918.8977 | Fax : 703.879.7589 | Email : info@softrams.com

2520 Lord Baltimore Dr. Suite #H, **Windsor Mill, MD** 21244
Phone : 571.918.8977 | Fax : 703.879.7589 | Email : info@softrams.com

POLAR

- ✓ Strategic Solutions
- ✓ Digital Technologies
- ✓ Business Intelligence
- ✓ Quality Assurance
- ✓ Staff Augmentation
- ✓ BPO Services

## POLAR IT

6095 Marshalee Drive, Suite 250
Elkridge, MD 21075
Tel: (410)-981-9981
Fax: (410)-540-9909
E-mail: contactus@polarits.com


Estate Home Realty

estatehome.realty@gmail.com
240-200-4009

# TAM Patrika CROSSWORD 2016

Please send your answers to tampatrika@tamaryland.org with-in 30 days after the release date of TAM Patrika.

- Answers received after 30-days of TAM Patrika release will not be considered.
- Participants must be of Telugu origin residing in Maryland, USA.
- Please encourage your kids to work on this.
- First 3 winners will be given a 10-dollar gift card each.
- Who ever sends the correct answers earlier to the above mentioned email address will be considered as winners.
- If no one answers all the questions correctly, winners will be decided based on most number of correct answers.
- TAM Patrika reserves the rights to select the winners.
- Any questions related to this can be sent to



**ACROSS:**

3. O2 (6)
6. Sail for Pleasure (6)
8. Bird House (4)
10. Capital of New Hampshire - Reverse (7)
11. 45th US State (4)
12. Less High (5)

**DOWN:**

1. A county name in Maryland State (5)
2. Flip the coin to decide (4)
4. Odorless gas in flash lamps (5)
5. Rough Calculation (8)
7. I can use this Rain or Shine (8)
9. A journey for pleasure (4)

# EXECUTIVE COMMITTEE - CHAIRS


Rajasekhar Cherukuri
TAM Patrika


Rakesh Madhav
Cultural


Bhagath Yarlagadda
Food Committee


Sombabu Mullapudi
Membership Promotion


Vamshi Reddy Ingu
Public Relations


Kalyani Sunki Reddy
Event Management


Kotla Thippareddy
Sports


Kiran Talluri
Election


Swathi Ranga
Decoration/Stage


Prasad Cherekar
Social Media


Madhavi Kaipa
Financial Audit


Shyamala Tirunagari
Hospitality


Sujatha Srinivas
Holiday Camps


Janaki Bhogineni
Immigration


Apparao Pathuri
Education/Telugu


Smitha Bodepudi
Volunteering Services


Harish Kukatla
Team Square/Emergency


Raj Reddy Yaramala
By-laws


Kiran Kumar Chandra
Technology/Web


Srinadh Kandru
Facility Services


Kondal Nookala
Community Services


Srinivas Yalamanchili
Transportation Services


Vijay Aluru
Awards Committee


Vasavi Kaza
Business Networking


Udaya Mugada
Publicity / Marketing

# EXECUTIVE COMMITTEE

**TAM Patrika**

Naga Prasad Ganapaneni - Co-chair

**Cultural**

Anu Oruganti - Co-chair

**Food**

Jitendra Chivukula - Co-chair

**Membership Promotion**

Siva Vasireddy - Co-chair

**Public Relations**

Srinivas Raju Rudraraju – Co-chair

**Event Management**

Sainath Bandari - Co-chair

**Sports**

Mrudula Mallina – Co-chair

Ramakrishna Gangavarapu - Co-chair

Ramarao Tulluri - Co-chair

**Election**

Srinivas Pigilam - Co-chair

**Decoration/Stage**

Srujana Nadella - Co-chair

**Immigration**

Prasad Cherekar - Co-chair

**Education/Telugu promotion**

Swathi Kuditipudi – Co-chair

**Volunteering Services**

Chandra Chilamakurthy – Co-chair

Harsha Peramaneni – Co-chair

Ram Sista - Co-chair

**Community Services**

Bharath Vatti - Co-chair

**Facility Services**

Kishore Korrapati - Co-chair

**Transportation Services**

Vasu Putta - Co-chair

**Awards Committee**

Shafi  Syed- Co-chair

# రచనలకు ఆహ్వానము

TAM పత్రిక గత సంచిక మీరు చదివి ఆనందించారు అని ఆశిస్తున్నాము (http://www.tamaryland.org/tam-patrika-details.html).

ఇక నుంచి TAM పత్రికను ప్రతి మూడు నెలలకు ఒకసారి మీ ముందుకు తీసుకు రావాలని నిశ్చయించాము. దీనికి మీ అందరి సహకారం మేము కోరుకుంటున్నాము. ఔత్సాహిక రచయితలు, రచయిత్రులు మీ కలం కదిపి మీ ఆలోచనలు పంచుకోవడానికి TAM పత్రికను వేదిక చేసుకుంటారని మేము ఆశిస్తున్నాము.

మీకు వ్రాసే అలవాటు వున్నా..వ్రాయాలని మనసులో కోరిక వున్నా..TAM పత్రిక మిమ్ము వెన్నంటి ప్రోత్సహిస్తుంది. కింద పేర్కొన్న నియమాలు పాటిస్తూ, మీ ఆలోచనలు మాకు ఈ మెయిల్ ద్వారా tampatrika@tamaryland.org కు పంపించండి....తెలుగు భాష ఉన్నతికి తోడ్పడండి.

1) అమెరికాలో తెలుగు ప్రజల రోజు వారీ జీవితంలో ప్రతిబింబించే సమస్యలను స్పృశిస్తూ, వాటికి మీకు తోచిన పరిష్కారాలు సూచిస్తూ ఉండేవి, చక్కటి తెలుగు హాస్యంతో కూడినవి, తెలుగు మహనీయుల జీవిత చరిత్రల గురించినవి, తెలుగు భాష ఉన్నతిని కోరుతూ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రోత్సాహం అందించేలా ఉండే వాటికి ప్రాధాన్యత ఇవ్వబడును.

2) మీరు వ్రాసే విషయాలు ఎవరికీ ఇబ్బంది కలిగించకూడదు. అందరి మనోభావాలను గౌరవించేలా వుండాలి. ఏ కులాలను, మతాలను కించపరిచేలా ఉండకూడదు.

3) మీరు మాకు పంపే ఆర్టికల్స్ మీ సొంతం అని హామీ పత్రం జతపరచాలి. ఇతరుల నుంచి స్ఫూర్తి పొంది వ్రాసే వాటికి references ఇవ్వాలి.

4) మీరు వ్రాసేవి తెలుగులో ఉంటే మంచిది. తెలుగు టైపింగ్ కొరకు www.lekhini.org లేదా మరే ఇతర online టైప్ రైటర్ సదుపాయం ఉపయోగించుకోండి. చేతి వ్రాతతో పంపే వారు చక్కటి దస్తూరితో వ్రాసి స్కాన్ చేసి పంపగలరని మనవి.

5) TAM పత్రిక ప్రతి మూడు నెలలకు ఒకసారి మొదటి తారీఖున వెలువడుతుంది. మీ అమూల్యమయిన ఆర్టికల్స్/కథలు/కవితలు మాకు 15 రోజుల ముందుగా అందేట్లు చూడండి.

6) మీ ఆర్టికల్స్ ప్రచురణకు స్వీకరించబడితే మీకు ఈ మెయిల్ ద్వారా తెలియజేయబడుతుంది.

7) ప్రచురణ తుది నిర్ణయం సంపాదకులదే. ఏ కారణం చేతనయినా మీరు పంపిన ఆర్టికల్స్/కథలు/కవితలు మీరు కోరుకున్న సంచికలో మేము ప్రచురించలేకపోయిన ఎడల, తదుపరి సంచికలో ప్రచురించే ప్రయత్నం చేస్తాము.

ఈ మెయిల్: tampatrika@tamaryland.org

TAM పత్రిక వెలువడు నెలలు (January, April, July, October)

**తెలుగు అసోసియేషన్ ఆఫ్ మేరీలాండ్**